Follow: @ANNTELUGU

ANN తెలుగు

# మహా పత్రిక

12-08-2025

మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 249 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



టాప్ న్యూస్

## కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు



- ఎస్ఎల్బీసీ కూలిపోవాలనే అలా చేశారు
- బీఆర్ఎస్ ఏడుపుల కారణంగానే టన్నెల్ పనులు ముందుకు పోలే
- కాళేశ్వరం నివేదికతో బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదు
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దోచుకోవడం, దాచుకోవడమే ఉండేది
- మేం చేస్తున్న అభివృద్ధి చూస్తుంటే కేసీఆర్‌కు కళ్ల మంటగా ఉంది
- చిట్‌చాట్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

02

## హైడ్రాకు షాకిచ్చిన మార్షల్స్!



- విధుల బహిష్కరణ.. ఎమర్జెన్సీ సేవలకు బ్రేక్
- జీతాలు తగ్గించడం, వీక్ ఆఫ్ లేవంటూ మార్షల్స్ ఆందోళన
- మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిది: హైడ్రా చీఫ్
- జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని రంగనాథ్ వెల్లడి

02

## ఢిల్లీ వీధుల్లో ఒక్క కుక్క కూడా ఉండొద్దు!



- 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలి
- అధికారులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ
- అడ్డుకోవడానికి సంస్థలు ప్రయత్నిస్తే చర్యలు తప్పని హెచ్చరిక
- తమ ఆదేశాలకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం

02

SRI GOLD
TRUSTED GOLD BUYERS

బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,02,280 |
| 22 క్యారెట్ | 93,750 |
| సిల్వర్ (కేజీ) | 1,17,000 |



# దద్దరిల్లిన ఢిల్లీ


రాహుల్ సారథ్యంలో ఇండియా కూటమి భారీ నిరసన

- రాహుల్ గాంధీ, ప్రియాంక సహా ఎంపీల అరెస్ట్
- బారికేడ్ పైకి ఎక్కి దూకిన అఖిలేష్ యాదవ్
- 300 మంది ఎంపీల నిరసన.. ఈసీ తీరుపై ఫైర్
- ఓట్ చోరీకి సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్

“ ఢిల్లీ దద్దరిల్లింది. ఈసీ తీరును నిరసిస్తూ ఓటరులిస్ట్‌లపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి తలపెట్టిన భారీ నిరసన ఒక్కసారిగా హస్తినలో హైటెన్షన్ క్రియేట్ చేసింది. రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీల పోరాట పటిమ చూసి ఇండియా కూటమి నేతలు, ప్రతిపక్షాలు ముగ్ధులయ్యారు. పార్లమెంట్ నుండి ప్రతిపక్ష నాయకుల మార్చ్ ప్రారంభం కాగా, దీనిని పోలీసులు అడ్డుకోవడంతో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ పోలీసు బారికేడ్‌పైకి ఎక్కి దూసుకెళ్లారు. ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ల లిస్టుల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను వ్యతిరేకిస్తూ అలాగే 2024 లోక్‌సభ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటర్ల మోసం జరిగిందని ఆరోపిస్తూ ఈ నిరసన చేపట్టారు. - మహా, ఢిల్లీ

03





# పాక్ అణుకూతలు

### భారత్ కౌంటర్ షాకులు

**మహా:** రెండు సార్లు అమెరికా పర్యటనకు వెళ్ళగానే పాక్ ఆర్మీ జనరల్ ఆసిమ్ మునీర్ అణు కూతలు కూస్తున్నారు. అమెరికా గడ్డ మీద నుంచే భారత్ పై అణ్వాయుధాలతో దాడి చేస్తామని, తమను తక్కువగా అంచనా వేయొద్దంటూ రెచ్చిపోయాడు. తమ అస్థిత్వానికి ఇబ్బంది వస్తే.. తమతో పాటు సగం ప్రపంచాన్ని కూడా

మిగతా 2లో

# పంద్రాగస్టుకు పదవుల పండుగ

## సీఎం రేవంత్‌తో పీసీసీ చీఫ్ మహేష్ కీలక భేటీ

ఒకేసారి దాదాపు 300 మందికి కార్పొరేషన్ డైరెక్టర్ పదవులు.. నెలాఖరుకల్లా డీసీసీలు

16 లేదా 17న పీఏసీ భేటీ.. బీసీ రిజర్వేషన్లపై వ్యూహం.. 23నుండి సెకండ్ ఫేజ్ పాదయాత్ర



**హైదరాబాద్, మహా:** పంద్రాగస్టుకు కాంగ్రెస్ నాయకులకు ఎంతకాలంగానో ఊరిస్తున్న నామినేటెడ్ పదవులు దక్కే అవకాశాలున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో టీపీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ భేటీ కాగా, ఇందులో అనేక కీలక అంశాలు చర్చకు వచ్చాయి. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో గంటన్నరకు పైగా సమావేశం సాగింది. ఈ భేటీలో నేతలు కీలక అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపారు. పార్టీ లో జోష్ తీసుకురావడం, జూబ్లీహిల్స్ బైపోల్, స్థానిక ఎన్నికలు, నామినేటెడ్ పదవులు, పార్టీ పదవుల భర్తీ వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. కార్పోరేషన్ ఛైర్మన్ లను నియమించి ఏడాదికి పైగా సమయం గడవగా, ఇప్పటికీ డైరెక్టర్లను నియమించలేదు. ఇపుడు బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్‌ల పోస్టుల నియామకాలను సాధ్యమైనంత త్వరగా ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే అన్ని నియోజకవర్గాలు, జిల్లాల నుండి సర్వేల ద్వారా, సమీక్షల ద్వారా నాలుగైదు రకాల నివేదికలు తెప్పించుకున్న సీఎం, పీసీసీ చీఫ్ లు జాబితాను ఫైనల్ చేయాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. వీలైతే పంద్రాగస్టుకే పదవుల జాబితా రిలీజ్ చేయాలని, లేకేంటే వినాయక చవితికి ముందే లిస్ట్ రిలీజ్ చేయాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఒకేసారి దాదాపు 300మంది నేతలకు పదవులు దక్కే అవకాశాలున్నాయి.

మిగతా 2లో

# ప్రభుత్వ విప్‌గా పాయం?

## పినపాక ఎమ్మెల్యేకు ఛాన్స్

- ఇటీవల ఖాళీ అయిన రెండు విప్ లు
- అడ్లూరి, రామచంద్రనాయక్ స్థానాలు ఖాళీ
- ఎస్టీ కోటాలో పాయం పేరు పరిశీలన
- సానుకూలంగా సీఎం రేవంత్ రెడ్డి
- మరో పదవి ఎస్సీ లేదా బీసీ నేతకు ఇచ్చే ఛాన్స్



**హైదరాబాద్, మహా:** రాష్ట్రప్రభుత్వం పదవుల భర్తీకి సంబంధించి కీలక చర్చలు జరుపుతోంది. ఇటీవల రాష్ట్రప్రభుత్వ విప్ లుగా ఉన్న అడ్లూరి లక్ష్మణ్ ను మంత్రిగా, రామచంద్రనాయక్ ను డిప్యూటీస్పీకర్‌గా కాంగ్రెస్ హైకమాండ్ నియమించింది. దీంతో ఆ రెండు విప్ పదవులు ఖాళీ అయ్యాయి. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో మూడు ఖాళీలు ఉన్నాయి. అసెంబ్లీ ప్రారంభమయ్యే సమయానికి విప్ పదవులు భర్తీ చేయవచ్చన్న చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ప్రస్తుతం ఖాళీ అయిన విప్ పదవుల్లో ఎస్టీ కోటాలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు దక్కే అవకాశాలున్నాయి.

మిగతా 2లో



## ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. బాధ్యత

- నిస్సహాయులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలి
- సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది
- అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సివిల్స్2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ. లక్ష చెక్కుల పంపిణీ

02

స్టాక్ మార్కెట్

| | |
|---|---|
| సెన్సెక్స్ | 80,604.08 |
| నిఫ్టీ | 24,585.05 |

ఈరోజు చికెన్ ధరలు

1 కేజీ రిటైల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 180 | 220 | 230 |

హోల్ సేల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 160 | 200 | 210 |

ఈరోజు గుడ్డు ధరలు

ఎన్ఈసీసీ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4.7 | 141 |

హోల్ సేల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4.7 | 141 |

రిటైల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 4.98 | 149.46 |

# రాష్ట్ర ముఖ్య నేతలే అవమానిస్తున్నారు

## పదవి ముఖ్యం కాదు.. ప్రభుత్వం అవినీతిరహిత పాలన అందించాలి

కాంగ్రెస్ హామీపై వాస్తవాలు చెప్పినందుకు భట్టికి థ్యాంక్స్

మంత్రి పదవిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్

**హైదరాబాద్, మహా:** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా.. రాష్ట్ర నేతలపై విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకున్నారని మండిపడ్డారు. తనకు మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాజగోపాల్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవిపై హైకమాండ్ మాట ఇచ్చిన విషయం సహా.. కొందరు అడ్డుకుంటున్నారనే వాస్తవాలను భట్టి బయటపెట్టారని చెప్పారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదన్నారు. ప్రజలుకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు



చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నానని పేర్కొన్నారు. తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశిస్తున్నానట్లు స్పష్టం చేశారు.

# జైళ్లు రాహుల్ సంకల్పాన్ని అణచివేయలేవు

## అరెస్టును ఖండించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, మహా:** ఢిల్లీ పోలీసులు ఈసీ కార్యాలయానికి వెళ్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ఎంపీలను అరెస్ట్ చేసి ప్రత్యేక బస్సుల్లో పోలీస్ స్టేషన్‌కు తరలించగా, దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి 'X' వేదికగా దీనిపై స్పందించారు. ప్రజాస్వామ్యయుతంగా ర్యాలీ చేస్తే పోలీసులు అడ్డుకోవడం ఏంటని ఫైర్ అయ్యారు. జైళ్లు రాహుల్ గాంధీ సంకల్పాన్ని అణచివేయలేవని.. విపక్ష సభ్యుల నోళ్లను మూయించలేవని ట్వీట్ చేశారు.



# ప్రభుత్వ విప్‌గా పాయం?



(మొదటిపేజీ తరువాయి)

దీనిపై పార్టీ ఉన్నతస్థాయి వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్ళిన పాయం వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పార్టీ హైకమాండ్ పెద్దలను కూడా కలిసినట్లు సమాచారం. వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు నిబద్ధతతో, అంకితభావంతో పనిచేస్తాడన్న పేరు పాయం వెంకటేశ్వర్లుకు ఉంది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాయం కు విప్‌పై సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు రెండో విప్ పదవిపై అనేకమంది నేతల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శ్రీగణేష్ , మేడిపల్లి సత్యంతో పాటు పలువురు బీసీ ఎమ్మెల్యేల పేర్లు కూడా వినబడుతున్నాయి. రెడ్డి, వెలమ సామాజికవర్గం నుండి గట్టిపోటీ ఉండడంతో చీఫ్ విప్ పదవి ఎవరో ఒకరికి దక్కే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ సమావేశాల ప్రారంభ సమయానికి విప్ ల భర్తీ జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

# పాక్ అణుకూతలు

## భారత్ కౌంటర్ షాకులు

(మొదటిపేజీ తరువాయి)

నాశనం చేస్తామంటూ తన అధికారిక పర్యటనలో ప్రకటించాడు. విచక్షణ లేకుండా నోటికి వచ్చినట్లు వ్యాఖ్యలు చేయటం ప్రపంచ భద్రతకు ముప్పని మునీర్ వ్యాఖ్యలను మాజీ భారత ఆర్మీ మేజర్ జనరల్ జిడి బక్షి ఖండించారు. పిచ్చెక్కిన మునీర్ అణుదాడి చేస్తామంటూ బెదిరించటాన్ని బక్షి కొట్టిపడేశారు. ఇటీవల మే నెలలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ మిస్సైళ్లను భారత భద్రతా వ్యవస్థలు కూల్చేసిన విషయాన్ని మునీర్ మర్చిపోయారని బక్షి అన్నారు. సిందూర్ సమయంలో పాక్ మూడు బ్యాలెస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించగా 100 శాతం వాటిని భారత్ అడ్డుకుందని అన్నారు. అలాగే పాక్ పంపిన వెయ్యి డ్రోన్లలో 90 శాతం నిరోధించబడ్డాయని బక్షి చెప్పారు. 3వ అణు యుగంలో ఇంటిగ్రేటెడ్ ఏడీ వ్యవస్థల పూర్తి సామర్థ్యం పాకిస్తాన్ వంటి చిన్న దేశాలు కలిగి ఉన్న అణ్వాయుధ స్థావరాలను మట్టికరిపిస్తాయని బక్షి అన్నారు.

# పంద్రాగస్టుకు పదవుల పండుగ

(మొదటిపేజీ తరువాయి)

ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న డిసిసిల జాబితాను కూడా ఈనెలాఖరుకల్లా రిలీజ్ అయ్యే అవకాశమున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన అంశాలు, వ్యూహాల గురించి కూడా చర్చించినట్లు తెలిసింది. ఇటీవల చేపట్టిన జనహిత పాదయాత్ర సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారాలపై చర్చించినట్లు తెలిసింది. ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా ప్రచారంలోకి తీసుకువెళ్లాలనే అంశాలపైన చర్చలు చేసినట్లు పార్టీ వర్గాల సమాచారం. జనహిత పాదయాత్ర ఫీడ్ బ్యాక్‌ను సీఎం రేవంత్ అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది.


**బీసీ రిజర్వేషన్లపై తగ్గేదెలే...**

ముఖ్యంగా 42% రిజర్వేషన్ల అమలు కోసం తదుపరి చేయవలసిన కార్యాచరణపై సీఎం, పీసీసీ చీఫ్ చర్చలు జరిగినట్లు తెలిసింది. అందులో భాగంగా ఈ నెల 16 లేదా 17 తేదీల్లో టీపీసీసీ పీఏసీ సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఈ పీఏసీ సమావేశంలో మెజారిటీ నాయకుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని 42 శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని నాయకులు అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్ల అంశం 42శాతం అమలుకు ఇంకా ఉన్న మార్గాలపై కసరత్తు చేస్తోంది. సెప్టెంబర్ మొదటివారంలో జూబ్లిహిల్స్ షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. స్థానికంపై పీఏసీలోనే నిర్ణయం తీసుకోనున్నారు.

# కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు

## ఎస్ఎల్బీసీ కూలిపోవాలనే అలా చేశారు

- బీఆర్ఎస్ ఏడుపుల కారణంగానే టన్నెల్ పనులు ముందుకు పోలే
- కాళేశ్వరం నివేదికతో బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదు
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దోచుకోవడం, దాచుకోవడమే ఉండేది
- మేం చేస్తున్న అభివృద్ధి చూస్తుంటే కేసీఆర్‌కు కళ్ల మంటగా ఉంది
- చిట్‌చాట్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా:** రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్ఎల్బీసీ మీద చూపిస్తుందని ఆరోపించారు. సోమవారం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఎస్ఎల్బీసీ కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఎస్ఎల్బీసీ టన్నెల్ ఓ అద్భుతమని, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని సెటైర్లు వేశారు. కాళేశ్వరం నివేదిక రావడంతో.. బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదని పేర్కొన్నారు. నివేదికతో బీఆర్ఎస్ బాగోతం బట్టబయలైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని చెప్పుకొచ్చారు.

**ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం..**

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడానికి బీఆర్ఎస్ నాయకులు కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై నమ్మకంతోనే ప్రజలు ఎన్నికల్లో గెలిపించారని స్పష్టం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని అన్నారు. ఇప్పుడు తాము అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కటి చక్కబెడుతూ ముందుకు పోతున్నామని చెప్పారు. తాము చేస్తున్న అభివృద్ధి చూస్తుంటే కేసీఆర్‌కు కళ్ల మంటగా ఉందని విమర్శించారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం, రైతు భరోసా ఇచ్చాం, రేషన్ కార్డులు ఇచ్చాం, సన్నబియ్యం ఇచ్చాం, 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం, ఇలా చెప్పుకుంటూ పోతే అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే తాము ఎంతో పని చేశామని అన్నారు.

# బెట్టింగ్ యాప్స్ కేసు

## నటుడు రాణాను 4 గంటల పాటు విచారించిన ఈడీ

## పారితోషికం, కమీషన్లపై ప్రశ్నలు



**హైదరాబాద్, మహా :** బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ అధికారులు సోమవారం సినీ నటుడు రానా దగ్గుబాటిను దాదాపు నాలుగు గంటల పాటు విచారించారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి తీసుకున్న పారితోషికం, కమీషన్లపై అధికారులు ప్రశ్నించారు. బెట్టింగ్ యాప్ కేసులో గతంలో విచారణకు రావాలని ఈడీ నోటీసులు ఇచ్చినప్పటికీ ముందస్తు బిజీ షెడ్యూల్ కారణంగా రానా కొంత సమయం కోరారు. ఇందుకు దర్యాప్తు సంస్థ అంగీకరించి, ఆగస్టు 11న హాజరుకావాలని సమన్లు ఇచ్చింది. దాంతో నేడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండను ఈడీ అధికారులు ఇప్పటికే ప్రశ్నించారు. ప్రకాశ్ రాజ్‌ను 6 గంటలు, విజయ్ దేవరకొండను 4 గంటల పాటు విచారించారు. మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో విజయ్ దేరవకొండను విచారించినట్లు సమాచారం. ఇక 13న తేదీన ఈడీ ఏదుట మంచు లక్ష్మీ విచారణను ఎదుర్కోనున్నారు. బీఎన్ఎస్‌లోని ఐటీ చట్టం 2000, 2008లోని 66డి, తెలంగాణ గేమింగ్ యాక్ట్‌లోని 3, 3(ఎ), 4 సెక్షన్లు, 318(4), 112, రెడ్ విత్ 49 సెక్షన్ల కింద ఈ కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసును దర్యాప్తు చేస్తోంది. చట్టవిరుద్ధ యాప్‌లను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు విచ్చలవిడిగా ప్రచారం చేశారన్న ఆరోపణలున్నాయి. ఇందుకు వారు భారీగా కమీషన్, పారితోషికం తీసుకున్నారంటూ పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ యాప్‌ల కారణంగా అప్పుల పాలై, అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. బెట్టింగ్ యాప్ వాడటం వల్ల అప్పులు చేసి చాలావరకు కుటుంబాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.



# ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. బాధ్యత

- నిస్సహాయులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలి
- సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది
- అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ. లక్ష చెక్కుల పంపిణీ

**హైదరాబాద్, మహా:** మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అని హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ. లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని అన్నారు.

**అప్పడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి..**

'సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయహస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయహస్తం పొందిన వారిలో 10 మంది సెలక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండి' అని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు.

## నిర్మాతలు, ఫెడరేషన్ సభ్యులు

# ఇరువైపులా పట్టు విడుపు ఉండాలి

- చర్చలతోనే ఏ సమస్యకైనా పరిష్కారం
- మా ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉంటుంది
- కార్మికులు చిన్న నిర్మాతల వైపు కూడా ఆలోచన చేయాలి
- సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్, మహా :** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ రోజు సచివాలయంలో సినిమా నిర్మాతలు, వివిధ సినిమా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సినీ కార్మికుల సమ్మె కారణంగా షూటింగ్‌లు నిలిపివేయడంతో పెండింగ్ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి వివిధ సంఘాల సభ్యులను కోరారు. సినీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేయనున్నామని, ఈ కమిటీ అన్ని పక్షాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు. బుధవారం నుండి షూటింగ్స్ పునఃప్రారంభమవుతాయన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఫిలిం హబ్‌గా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని మంత్రి పునరుద్ఘాటించారు. సినిమా, వినోద రంగంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో అందమైన ప్రదేశాలు ఉండటంతో అవి ఉత్తమ సినిమా షూటింగ్ లొకేషన్లుగా ఉపయోగించవచ్చని చెప్పారు. ఇది స్థానిక ప్రజలకు ఆదాయాన్ని కల్పించడమే కాకుండా ఉపాధి అవకాశాలు కూడా పెంచుతుందన్నారు. సినిమా కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉంది. అదే సమయంలో సినీ పరిశ్రమలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని మంత్రి తెలిపారు. అయితే సమ్మెకు వెళ్లడం సరైన మార్గం కాదని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద సినిమా కార్మికులకు ఇళ్లు ఇవ్వాలని, అలాగే మౌలిక సదుపాయాలు కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలన్న లక్ష్యంతో సానుకూలంగా ఉన్నారని మంత్రి చెప్పారు. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ అన్ని పక్షాల మధ్య ఐక్యత అవసరమని పేర్కొన్నారు.

# హైడ్రాకు షాకిచ్చిన మార్షల్స్ !

## విధుల బహిష్కరణ.. ఎమర్జెన్సీ సేవలకు బ్రేక్

- జీతాలు తగ్గించడం, వీక్ ఆఫ్ లేవంటూ మార్షల్స్ ఆందోళన
- మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిది: హైడ్రా చీఫ్
- జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని రంగనాథ్ వెల్లడి



**హైదరాబాద్, మహా:** రాష్ట్ర ప్రభుత్వం జీతాలు తగ్గించడంపై హైడ్రా మార్షల్స్ ఆందోళన చేపట్టారు. విధులను బహిష్కరించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో హైడ్రా కంట్రోల్ రూమ్ సేవలతో పాటు ట్రైనింగ్, ప్రజావాణి సేవలు నిలిచిపోయాయి. నగరంలోని 150 డివిజన్లలో హైడ్రా సేవలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. విధుల బహిష్కరణపై మార్షల్స్ స్పందించారు. తమ డైరెక్టర్ జనరల్ ఆదేశాల ప్రకారం తమకు రూ. 45 వేలు జీతం ఇవ్వాలని, ఇక్కడ చాలా తక్కువ జీతం ఇస్తున్నారన్నారు. ఇచ్చేది తక్కువ అంటే.. ఇప్పుడు మరలా తగ్గించడం దారుణం అని పేర్కొన్నారు. తమకు సరిపడ జీతం ఇస్తేనే పని చేస్తాం అని మార్షల్స్ స్పష్టం చేశారు.

**అరేయ్, ఒరేయ్ అంటున్నారు..**

'మాకు హైడ్రా నుంచి పే స్కేల్ రూ.22500 అని జీఓ వచ్చింది. మొన్నటి వరకు రూ. 29000 జీతం వచ్చేది. దానిపై మాట్లాడానికి రంగనాథ్ గారిని కలవడానికి వచ్చాము. మేము ఆర్మీ నుంచి రిటైర్ అయ్యాము కాబట్టి పెన్షన్ వస్తుంది. కానీ కొందరు మా పెన్షన్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. మేము దేశానికి చేసిన సేవను గుర్తించి పెన్షన్ ఇస్తున్నారు. కూలీ పని చేసుకునే వాళ్లకు కూడా జీతం పెరుగుతుంది.. మాకు ఇచ్చే జీతం తగ్గించారు. మాకు సరైన గౌరవం ఇవ్వాలి. మాన్సూన్ ఎమర్జెన్సీ అని కనీసం వీక్ ఆఫ్ ఇవ్వడం లేదు. పైగా గౌరవం ఇవ్వడం లేదు. కొందరు అధికారులు రెస్పెక్ట్ ఇవ్వకుండా.. అరేయ్, ఒరేయ్ అంటున్నారు. మాకు కూడా సెల్ఫ్ రెస్పెక్ట్ ఉంటాదని గుర్తుంచుకోవాలి' అని మార్షల్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**జీతాలు తగ్గే అవకాశం లేదు..**

హైడ్రా మార్షల్స్ ఆందోళనపై కమిషనర్ రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. హైడ్రా మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిదని కమిషనర్ రంగనాథ్ చెప్పుకొచ్చారు. జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని తెలిపారు. హైడ్రాలో పనిచేస్తున్న వారి జీతాలు తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్న కన్ఫ్యూజన్‌తో మార్షల్స్ ఆందోళన చెందారని వివరించారు. అందరికీ అర్థం అయ్యేలా వివరించామని పేర్కొన్నారు. వాళ్ళు కూడా సంతోష పడ్డారని చెప్పారు. హైడ్రాలో పని చేస్తున్న మార్షల్స్‌కి ఇంకా జీతం పెరుగుతుందని రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా మార్షల్స్ పట్ల ఏ అధికారి అమర్యాదగా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలా ఎవరైనా చేస్తే.. నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో కూడా సమీక్షించి అక్కడ పరిస్థితిని చూసి జీతాలు పెంచే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఎక్కువ గంటలు పనిచేస్తే.. ఓవర్ టైమ్ ఇవ్వాలనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని రంగనాథ్ వెల్లడించారు.


# ఢిల్లీ వీధుల్లో ఒక్క కుక్క కూడా ఉండొద్దు!

- 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలి
- అధికారులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ
- అడ్డుకోవడానికి సంస్థలు ప్రయత్నిస్తే చర్యలు తప్పని హెచ్చరిక
- తమ ఆదేశాలకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం

**ఢిల్లీ, మహా:** ఢిల్లీ వీధుల్లో ఒక్క కుక్క కూడా ఉండటానికి వీల్లేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని సుప్రీంకోర్టు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై విచారించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

**ఆ పిటిషన్లను విచారించబోము..**

ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా ఢిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది. వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దివాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరగా.. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు. జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దివాలా 'ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా?' అని ప్రశ్నించారు.



# దద్దరిల్లిన ఢిల్లీ

- రాహుల్ గాంధీ, ప్రియాంక సహా ఎంపీల అరెస్ట్
- బారికేడ్ పైకి ఎక్కి దూకిన అఖిలేష్ యాదవ్
- 300 మంది ఎంపీల నిరసన.. ఈసీ తీరుపై ఫైర్
- ఓట్ చోరీకి సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్







**ఢిల్లీ, మహా:** ఢిల్లీ దద్దరిల్లింది. ఈసీ తీరును నిరసిస్తూ ఓటరులిస్ట్ లపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి తలపెట్టిన భారీ నిరసన ఒక్కసారిగా హస్తినలో హైటెన్షన్ క్రియేట్ చేసింది. రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీల పోరాట పటిమ చూసి ఇండియా కూటమి నేతలు, ప్రతిపక్షాలు ముగ్ధులయ్యారు. పార్లమెంట్ నుండి ప్రతిపక్ష నాయకుల మార్చ్ ప్రారంభం కాగా, దీనిని పోలీసులు అడ్డుకోవడంతో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ పోలీసు బారికేడ్‌పైకి ఎక్కి దూసుకెళ్లారు. ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ల లిస్టుల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను వ్యతిరేకిస్తూ అలాగే 2024 లోక్‌సభ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటర్ల మోసం జరిగిందని ఆరోపిస్తూ ఈ నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన ఈ మార్చ్ సోమవారం ఉదయం 11:30 గంటలకు పార్లమెంట్ నుండి మొదలైంది. ఈ మార్చ్ లో ఉభయ సభల నుండి మొత్తం 300 మందికి పైగా ఎంపీలు పాల్గొన్నారు. అయితే, ఢిల్లీ పోలీసులు ఈసీ ఆఫీసుకి వెళ్లే దారిలో బారికేడ్లు పెట్టడంతో నిమిషాల్లోనే పరిస్థితి వేడెక్కింది. నిజం దేశం ముందు ఉంది. ఈ పోరాటం రాజకీయం కోసం కాదు, రాజ్యాంగాన్ని కాపాడటానికి. ఈ పోరాటం ఒక మనిషి, ఒక ఓటు కోసం. మాకు స్వచ్ఛమైన ఓటర్ల లిస్ట్ కావాలి అని అన్నారు. ఈ మార్చ్ సమయంలో శాంతిభద్రతలను కాపాడటానికి పోలీసులు, క్విక్ రియాక్షన్ బృందాలను, అదనపు భద్రతా వాహనాలను మోహరించారు. నిరసనకి ముందు ఢిల్లీ పోలీసుల ప్రకారం మార్చ్ కోసం ఎవరు అనుమతి తీసుకోలేదని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి ఈసీ ఆఫీస్, పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

### రాహుల్ సహా నేతల అరెస్ట్

బీహార్‌లో జరుగుతున్న అక్రమాలు, ఓటర్ల లిస్టుల తారుమారు రాబోయే ఎన్నికలకి ముప్పు కలిగిస్తున్నాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఎస్ ఐఆర్ కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ పార్లమెంటు నుండి భారత ఎన్నికల కమిషన్ వరకు మార్చ్ నిర్వహించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సంజయ్ రౌత్, సాగరికా ఘోష్ సహా ఇతర ఎంపీలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అరెస్ట్ సందర్భంగా ప్రియాంక గాంధీ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఓట్ చోరీ బంద్ కరో అంటూ నినదించారు. ఇండియా కూటమి నేతలను అదుపులోకి తీసుకోవడాన్ని పలువురు నేతలు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని, ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత లేదని వారు విమర్శించారు. ఈ నిరసన ద్వారా ఎన్నికల సంస్కరణలపై దృష్టి సారించాలని, ఓటర్ల హక్కులను కాపాడాలని ఇండియా కూటమి నేతలు పిలుపునిచ్చారు.

### ఈసీకి ఇబ్బంది ఏంటి?

#### మల్లికార్జున ఖర్గే ఫైర్

నిరసనను అడ్డుకోవడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు ఎన్నికల కమిషన్ దగ్గరికి వెళితే, ఈ ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. వాళ్లు దేనికో భయపడుతున్నట్లు అనిపిస్తోందన్నారు. ఇది శాంతియుతంగా జరిగిన ఆందోళన మాత్రమేనని, ఎన్నికల కమిషన్ దీన్ని మరింత సున్నితంగా నిర్వహించాలన్నారు. కూటమి పార్టీల నుంచి 30మంది ఎంపీలను మాత్రమే ఎంచుకోవడం సాధ్యం కాదన్నారు.

# మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్ల అప్పు

### ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టలేదు

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది**

**రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే అప్పులు మాత్రం పెరుగుతున్నాయి**

**ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్**




**హైదరాబాద్, మహా:** కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోందన్నారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోందని విమర్శించారు. ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుండా, ఒక్క ప్రాజెక్టు కట్టకుండా, విద్యార్థులకు మంచి భోజనం పెట్టకుండా, అప్పులతో ఏం చేస్తున్నారో ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల అమలు సంగతేమో కానీ.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా ఖతం పట్టించింది అని మండి పడ్డారు. కాగ్ ఇచ్చిన తాజా నివేదికలోని అంశాలను ప్రస్తావన, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిందని దుయ్యబట్టారు.

**ఆర్థిక నిపుణులు ఏం సమాధానం చెబుతారు?..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులైందని, రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. 'రూ. 2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ. 10,583 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్లు అప్పుగా తీసుకున్నారు. పన్నేతర ఆదాయం కూడా దారుణంగా పడిపోయిందని, బడ్జెట్‌లో అంచనా వేసిన దానిలో కేవలం 3.37 శాతం మాత్రమే వసూలు అయ్యింది. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా కట్టలేదు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఆటో పైలట్‌లో ఉందని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు ఈ పరిస్థితిపై ఏం సమాధానం చెబుతారు?. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక ఉందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలి అని' డిమాండ్ చేశారు.

# 10 సంవత్సరాల నుంచి గుడిసె వాసులు ఉంటున్న భూమి తమదే

### చెరుకుపల్లి యమునా దేవి



**వరంగల్, మహా :** హనుమకొండ జిల్లా కేంద్రంలోని బాలసముద్రంలో ఉన్న సర్వేనెంబర్ 1086,1084 లో గల ఎకరం ఎనిమిది గంటల భూమి తమదేనని చెరుకుపల్లి యమునా దేవి W/O లెట్ మల్లారెడ్డి ఆరోపిస్తున్నారు. కాగా గత పది సంవత్సరాల క్రితం జితేందర్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ లో ఆనాటి వరంగల్ జిల్లా కలెక్టర్ వాకటి కరుణ నిరుపేదల గూడు కోసం వారిని భూమిని ఇవ్వవలసిందిగా... కోరగా పేదల కోసం... ప్రభుత్వం వారికి ఇళ్ళను నిర్మించిన వెంటనే.. పేదలు కాళీ చేసిన స్థలాన్ని తిరిగి పొందే విధంగా తమ దగ్గర ఒప్పంద పత్రాలు ఉన్నాయని మీడియా ద్వారా వివరాలు తెలిపారు...గత 2 రోజుల క్రితం రాష్ట్ర రెవెన్యూ శాఖ.. గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా జితేందర్ సింగ్, అంబేద్కర్ నగర్ గుడిసె వాసులకు బాలసముద్రంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేయగా..నాటి ఒప్పంద ప్రకారం తమ భూమిని తమకే కేటాయించాలని.. వారు డిమాండ్ చేశారు. భూమికి సంబంధించిన పత్రాలతో పాటు నాడు వరంగల్ జిల్లా కలెక్టర్గా ఉన్న వాకటి కరణతో కుదురుచుకున్న ఒప్పంద పత్రం తమ దగ్గర ఉన్నాయని ఆమె తెలిపారు.. కాగా ఇన్ని రోజులు నిరుపేదల ఇళ్ల కోసం నిరంతరం వార్తలలో నిలిచిన బాలసముద్రం భూమి మరోసారి తెరపైకి రావడం నగరంలో మరోసారి చర్చనియాంశంగా మారింది. కాగా నిరుపేదలు ఖాళీ చేసినటువంటి స్థలంలో ఇప్పటికే బల్ది అధికారులు పెన్సిలింగ్ ఏర్పాటు చేసేందుకు పనులను మొదలుపెట్టారు... దీంతో యజమానులు తమ భూమిని తమకు అప్పగించేలా చేయాలని ఆమె వేడుకుంటున్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరగాలి

### జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్

- ఉత్సవాల నిర్వహణకు నిధుల కొరత లేదు
- గతం కంటే ఘనంగా గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తాం



**హైదరాబాద్, మహా :** రానున్న గణేష్ ఉత్సవాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా , శాంతియుత వాతావరణంలో జరిగేలా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సహకారం అందించాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 27 వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ తేదీన పూర్తి కానున్న గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కమిషనర్ అధ్యక్షతన సన్నాహక సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... గత సంవత్సరం మాదిరిగానే గ్రేటర్ పరిధిలో ఘనంగా గణేష్ ఉత్సవాలు జరిగేలా జీహెచ్ఎంసీ, పోలీస్, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సహకారం అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే నగర పరిధిలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. గణేష్ ప్రతిమల ఊరేగింపు జరిగే జాతీయ రహదారుల్లో ఏమైనా రోడ్లు రిపేర్ ఉంటే వాటిని కూడా చేపడతామని చెప్పారు. పోలీస్ శాఖ సూచన మేరకు నిమజ్జనం సజావుగా, వేగంగా పూర్తి చేసేందుకు గత సంవత్సరం కంటే ఎక్కువ క్రేన్ లు కూడా ఉపయోగిస్తామని చెప్పారు. గణేష్ ఉత్సవాలకు బడ్జెట్ ప్రాబ్లం లేదని, వివిధ పనుల నిమిత్తం గతం కంటే కూడా అధిక నిధులు కేటాయిస్తామని, లాజిస్టిక్స్ సమకూర్చుతామనీ కమిషనర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులకు తెలిపారు. వేడుక సజావుగా జరిగేందుకు జోనల్ పరిధిలో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. గత లోటుపాట్లను సమీక్షించుకుంటూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గణేష్ ఉత్సవాలను జరిగేలా చూస్తామని కమిషనర్ తెలిపారు. లా అండ్ ఆర్డర్ అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు పలు సూచనలు చేశారు. ప్రతి సంవత్సరం భాగ్యనగర్, ఇతర గణేష్ ఉత్సవ సమితి ప్రభుత్వ శాఖల సమన్వయంతో పండుగ సజావుగా జరుపుకుంటున్నామని తెలిపారు. వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున గణేష్‌పండాలు, మండపాల నిర్మాణానికి క్వాలిటీ మెటీరియల్ , క్వాలిటీ వైరింగ్ తో సహా నాణ్యమైన లాజిస్టిక్ ఉపయోగించాలని చెప్పారు. ఊరేగింపు సమయంలో ప్రతిమల అధిక ఎత్తుతో ఇబ్బందులు, ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేందుకు ముందే రూట్ మ్యాప్ , వాహనం హైట్ ఆధారంగా ప్రతిమలను ప్రతిష్టించాలని కోరారు. ప్రతి మండపం వద్ద కనీసం ఒక్క సీసీ కెమెరా ఏర్పాటు చేసుకునేలా చూడాలని కోరారు. పెద్ద మండపాల్లో ముగ్గురికి తగ్గకుండా వాలంటీర్ సేవలను ఉపయోగించుకోవాలని చెప్పారు. పెద్ద మండపాలలో సందర్శనం కోసం వచ్చే మార్గాలను వేరు వేరు గా ఏర్పాటు చేయాలన్నారు. ఖైరతాబాద్, బాలాపూర్ సహా నగరంలోని అన్ని గణేష్ విగ్రహాల ఊరేగింపు సకాలంలో ప్రారంభం అయ్యేలా సహకరిస్తే నిమజ్జనం సజావుగా సాగుతుందని చెప్పారు.


అంతకుముందు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు గణేష్ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, అడిషనల్ కమిషనర్ లు రఘు ప్రసాద్, సుభద్ర, hmda జాయింట్ కమిషనర్ కోట శ్రీవాత్సవ CE రత్నాకర్, ఎలక్ట్రికల్ ce ప్రభాకర్, జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, రవి కిరణ్, వెంకన్న, హేమంత్ సహదేవరావు, అపూర్వ చౌహాన్, హెచ్ ఎండీఏ, హెచ్ఎంఆర్ ఎల్, టీసీఆర్టీసీ ,హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పోలీస్ అధికారులు, HMS&SB, అగ్నిమాపక, నీటి పారుదల, పర్యాటకం, ఆరోగ్యం, కాలుష్య నియంత్రణ బోర్డు, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు



Z కేటగిరీ

# కేసీఆర్ ఆరోగ్యంపై సీఎం రేవంత్ ఆందోళన !!

**"మా ఆరోగ్యం గురించి మీకెందుకు" అని కేసీఆర్ మనుషులు చెబుతున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై చర్చ జరుగుతున్నది. కేసీఆర్ ఆరోగ్యం గురించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకన్నా తెలంగాణ సమాజం ఎక్కువగా కలవరపడుతోంది.కేసీఆర్ క్షేమ సమాచారం తెలుసు కోవలసిన అవసరం ప్రతి పౌరునికి ఉన్నది. ఉద్యమకారునిగా, ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాజకీయాల్లో 'పర్వతం' వంటి నాయకుడు.కనుక ఎలా ఉన్నారు?ఎక్కడున్నారు?ఏం చేస్తున్నారు? ఆయన దినచర్య ఏమిటి?పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నారా? కార్యకర్తలను కలుస్తున్నారా? బాగున్నారా? ఆయనకు ఏమీ కాలేదు కదా?ఇటీవలి కాలంలో తరచూ వైద్యపరీక్షలు ఎందుకు చేయించు కుంటున్నారు? ఆయన ఏయే సమస్యలతో బాధపడుతున్నారు?వంటి ప్రశ్నలకు సాధారణ ప్రజలు సమాధానాలు తెలుసుకోవాలని ఆసక్తి చూపడం సహజం.**





- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్

రాజకీయాలు నిరంతరం ఒక పరుగు పందెం.ప్రవహించే జీవనదిలో నిరంతరం ఈదుతూ సాగడం. ప్రజల మధ్య,కార్యకర్తల మధ్య,పార్టీ కార్యకలాపాల మధ్య నిరంతరం చలనంతో సాగడం.పద్నాలుగేండ్ల పాటు తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి,పదేండ్లు ముఖ్యమంత్రిగా ఒక వెలుగు వెలిగిన నాయకుడు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ ప్రజలకు మరింత దూరమవుతూ వచ్చారు.పార్టీ అధినేతగా ఉన్నా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా లేరు.తన కొడుకు,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైనే భారం వేసినట్టు పరిణామాలు కనిపిస్తున్నవి.కేటీఆర్ కు ముఖ్యమంత్రి పదవినిచ్చి,యావత్తు భారతదేశాన్ని పరిపాలించాలనుకున్న కేసీఆర్ తన కల భగ్నం కాగానే కుంగిపోయారు.దెబ్బ మీద దెబ్బలాగా పలు కేసులు ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నవి.

బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ యోగ క్షేమాలను రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.కేసీఆర్ తన ఎర్రవల్లి ఫార్మ్ హౌజ్ కు పరిమితమైనందున ప్రభుత్వాధినేతగా సీఎం రేవంత్,ఆయన ఆరోగ్యానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవాలని అనుకుంటున్నారు.ఇది మంచి సంప్రదాయం.ఇంతకు ముందు కేసీఆర్ కిందపడి తుంటి ఎముక విరిగి,ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు ముఖ్యమంత్రి వెళ్లి పరామర్శించారు.ఇటీవలి కాలంలో అటు ఏఐజీ,ఇటు యశోద ఆసుపత్రులలో కేసీఆర్ కు వైద్యపరీక్షలు నిర్వహించారు.రాజకీయాలు రాజకీయాలే,పరామర్శలు పరామర్శలే కదా! రేవంత్ ను తన శత్రువుగా కేసీఆర్ భావిస్తుండవచ్చు.కానీ ముఖ్యమంత్రి మాత్రం కేసీఆర్ ను శత్రువుగా పరిగణించడం లేదు.పైగా రాజకీయంగా తన యుద్ధం కేసీఆర్ తో తప్ప కేటీఆర్,హరీశ్ రావు వంటి వారితో కాదని ఇప్పటికే చాలాసార్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు.

అసెంబ్లీ సమావేశాల్లో అయినా,విలేకరుల సమావేశాలలో అయినా కేసీఆర్ తో పోరాటం జరిపితే వచ్చే 'కిక్కు' వేరు.ఆ మజా వేరు.కేటీఆర్ ను తన సమఉజ్జీగానే ముఖ్యమంత్రి లెక్కలోకి తీసుకోదలచుకోలేదు.కనుక కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని,కాళేశ్వరం,ఫోన్ ట్యాపింగ్,రైతుబంధు వంటి అనేక విషయాలపైనా,పదేండ్ల పాటు తెలంగాణను కేసీఆర్ అండ్ కో ఎలా విధ్వంసం చేశారో... వంటి అంశాలపైనా ఆయనతో తలపడాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు.కేసీఆర్ హాజరయితేనే చర్చ హాట్ హాట్ గా జరుగుతుందని తెలంగాణ ప్రజలు కూడా భావిస్తున్నారు. మీడియాకు అందుతున్న సమాచారం ప్రకారం కేసీఆర్ ముఖ్యమంత్రిగానే అసెంబ్లీలో కాలు మోపాలని అనుకుంటున్నారు.కేసీఆర్ మనసులో ఏమి వున్నదో ఏమో కానీ,తన మైలేజికి గండి పడుతుందన్న భావనతోనే కేసీఆర్ ను అసెంబ్లీకి హాజరు కాకుండా కేటీఆర్ అడ్డుకుంటున్నట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ఒక ప్రచారం ఉన్నది.ఆగస్టు 15 తర్వాత జరగనున్నట్టు భావిస్తున్న అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా,లేదా అన్నది ఇప్పటికీ సస్పెన్సుగా ఉన్నది.

''కేసీఆర్ ఫాంహౌజ్ కు చర్లపల్లి జైలుకు తేడా ఏముంది? అక్కడా పోలీసులు ఉంటారు,ఇక్కడా ఉన్నారు.మధ్య మధ్యలో విజిటర్స్ వచ్చి మాట్లాడి వెళ్తారు.ఆయన తనను తానే బంధించుకున్నారు. కేసీఆర్ జైలులోనే ఉన్నారు.కొత్తగా జైలుకు పంపాల్సిన అవసరం ఏమున్నది'' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 7 న ఢిల్లీలో చెప్పారు.''కేసీఆర్‌ను ఓడించడమే పెద్ద శిక్ష.కేసీఆరే కాదు. ఏ రాజకీయ నాయకుడికైనా ఎన్నికల్లో ఓడించడమే అతిపెద్ద శిక్ష''అని కూడా ఆయన అన్నారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన విషయాల్లో కేసీఆర్ ఆరోగ్యం గురించి సీఎం చేసిన వ్యాఖ్యలు ఆయన రాజకీయ పరిపక్వతకు అద్దం పడుతున్నవి.

**''కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి నాకు తెలియదు.ప్రతిపక్ష నేత హోదాలో ఉన్నారు కనుక ఆయనకు అనారోగ్య సమస్య తలెత్తితే మంచి వైద్యం అందించాలని ఆరోగ్య సెక్రటరీకి చెప్పా.కాకపోతే మా ఆరోగ్యం గురించి ఎవరికీ చెప్పేది లేదని అంటున్నారు.గతంలో జైపాల్ రెడ్డి ఆరోగ్యం విషయంలో అప్పటి ప్రభుత్వం ఇలానే స్పందించింది. వాజ్‌పేయి విషయంలోనూ ఆనాటి ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రద్ధ తీసుకున్నారు. నేను విద్వేష రాజకీయాలు చేయను. నాకా అవసరం లేదు.కేసీఆర్ లాగా ప్రతీకార రాజకీయాలు చేయను'' అని రేవంత్ వ్యాఖ్యానించారు.కేసీఆర్ ఆరోగ్య విషయం ప్రభుత్వ బాధ్యత అని సీఎం గుర్తు చేశారు.**

కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'కేసీఆర్ అరెస్టు'కు సంబంధించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీశాయి.సీఎం వ్యాఖ్యలను వక్రీకరించేందుకు బీజేపీ నాయకులు ప్రయత్నిస్తున్నారు.వాళ్ళు అలాంటి ప్రయత్నాలు చేయకపోతే ఆశ్చర్యపోవాలి గానీ,సీఎంను హేళన చేస్తే ఎలా ఆశ్చర్యపోగలం! బీజేపీ నాయకులు తమ డ్యూటీ తాము చేస్తున్నారు.''బీఆర్ఎస్ పదేళ్ల అవినీతికి కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణగా ఉంది.ఒకరికొకరు అవినీతి,దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నారు.కాళేశ్వరం కమిషన్ నివేదికను క్యాబినెట్‌లో చర్చించిన రేవంత్ ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలి.కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ,విజిలెన్స్,జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలు తేల్చినందున.ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.అసెంబ్లీ పేరుతో కాలయాపన చేస్తున్నారు''అని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ విమర్శించారు.

కాళేశ్వరం సహా బిఆర్ఎస్ హయాంలో జరిగిన కుంభకోణాలపై సిబిఐ విచారణ జరపాలని బీజేపీ నాయకులు కిషన్ రెడ్డి,బండి సంజయ్,రఘునందన్ రావు,అరవింద్ వంటి వారంతా డిమాండ్ చేస్తున్నారు.సిబిఐకి ఈ కేసులు అప్పగించడానికి రేవంత్ ప్రభుత్వం సిద్ధంగా లేదు.అందుకు కారణాలు కూడా లేకపోలేదు.బిఆర్ఎస్,బీజేపీల మధ్య 'అనుబంధం' ఉన్నందున సీబీఐకి అప్పజెపితే కేసు కోల్డ్ స్టోరేజ్ కు వెళ్లిపోతుందన్నముఖ్యమంత్రి రేవంత్ అనుమానం ప్రధాన కారణం.సీఎం అనుమానాన్ని పూర్తిగా తోసిపుచ్చలేం.బీజేపీలో బిఆర్ఎస్ పార్టీ 'విలీనం' వదంతులు,వాటికి బలం చేకూరేలా ఎమ్మెల్సీ కవిత,బీజేపీ ఎంపీ సీఎం. రమేష్,బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వివిధ సందర్భాలలో చేసిన వ్యాఖ్యలతో గందరగోళం కొనసాగుతోంది. కేంద్ర దర్యాప్తు సంస్థలకు కేసులను అప్పజెపితే,ఆ కేసులను అడ్డుపెట్టుకొని కేసీఆర్,కేటీఆర్ లను తమ 'గుప్పిట్లో' పెట్టుకోవడానికి బీజేపీ వ్యూహరచన చేసి ఉంటుందన్న ప్రచారం ఢిల్లీ వర్గాలలో ఉన్నది.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ రాష్ట్ర బీజేపీ తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ ను ఏడాది కిందటే కోరింది.ట్యాపింగ్ కేసు పూర్తి వివరాలతో ముఖ్య నాయకులంతా ఓ లేఖ రాశారు.ఈ కేసులో పోలీస్ ఉన్నతాధికారులు అరెస్ట్ అయ్యారని లేఖలో నేతలు తెలిపారు.మరి కొందరు పోలీసులపై దర్యాప్తు కొనసాగుతున్నదని ,ఈ ట్యాపింగ్ లో గత పాలకుల ప్రమేయం ఉన్నట్లు గుర్తు చేశారు.ఈ కేసులో నిజనిజాలు వెలుగులోకి రావాలంటే సిబిఐ విచారణ జరపాలని గవర్నర్ ను అభ్యర్థించింది.లేఖపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి,ఎంపి లక్ష్మణ్ తో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతకాలు చేశారు.ఫోన్ ట్యాపింగ్ కు ఎవరు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు.అందుకు సీబీఐకి ఈ కేసును అప్పగిస్తేనే అసలు దోషులు బయటపడతారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ స్పష్టం చేశారు.ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని ఈ వ్యవహారం నడిచిందన్న వార్తలు కలవరపెడుతున్నాయని బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

దేశ భద్రతకు భంగం కలిగించేలా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అసలు సూత్రధారులను కాపాడేందుకు రేవంత్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని బీజేపీ సంవత్సరకాలంగా ఆరోపిస్తూనే ఉన్నది.ప్రధాని మోదీ పదేండ్ల పాలన,అభివృద్ధిపై చర్చ జరగకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయన్నది మరో కోణం. కాళేశ్వరం,ధరణి,ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలతో ప్రతిరోజు పతాక శీర్షికల్లో వార్తలు వచ్చేలా రేవంత్ కుట్రలు చేస్తున్నారన్నది బీజేపీ నాయకుల వాదన.బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ అనేక ఆరోపణలు చేసినా చర్యలు మాత్రం తీసుకోవడం లేదన్న నిందలు వేస్తున్నారు.బిఆర్ఎస్ హయాంలో లిక్కర్ విక్రయాలు,విద్యుత్ కొనుగోళ్లు ,కాళేశ్వరం ప్రాజెక్టు,మిషన్ భగీరథ,ఈ కార్ రేసింగ్,ఫోన్ ట్యాపింగ్,గొర్రెల పంపిణీ తదితర పెక్కు పథకాలలో అవినీతి,అక్రమాలు విచ్చలవిడిగా జరిగాయన్న ఆరోపణలున్నవి.

2018 అసెంబ్లీ ఎన్నికలు,2019 పార్లమెంట్ ఎన్నికలు,దుబ్బాక,మునుగోడు బై ఎలక్షన్లలోనూ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కారణంగానే ఇరుక్కున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కూతురు కవితను విచారించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తాజాగా డిమాండ్ చేశారు.ట్యాపింగ్ జరిగిందని స్వయంగా కవితే చెప్పారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని తాను దేవుడి సాక్షిగా ప్రమాణం చేసేందుకు సిద్ధమని బండి అన్నారు. ట్యాపింగ్ చేయలేదని కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో ప్రమాణం చేసే దమ్ముందా..? అని కేటీఆర్‌కు ఆయన సవాల్ విసిరారు.ఫోన్ ట్యాపింగ్ జరగలేదని హరీశ్‌రావు కూడా ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు.

**''కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని అప్పటి ఏసీపీ రాధాకిషన్‌రావు వాంగ్మూలం ఇచ్చారు.టెలికం రెగ్యులేటరీ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది.కేంద్ర హోం శాఖకు కేసీఆర్ తప్పడు సమాచారమిచ్చి ఎస్ఐబీ చీఫ్‌గా ప్రభాకర్‌రావును నియమించారు. మావోయిస్టుల అణచివేత కోసం ఏర్పాటయిన ఎస్.ఐ.బి.ని రాజకీయ ప్రముఖులు,సినీ తారలు,వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేయడానికి ప్రయోగించారు. ఆ డేటాతో బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు.ఆ డబ్బుల లావాదేవీలు వెలుగులోకి రావాలంటే ఈ.డీ విచారణతోనే సాధ్యమవుతుంది. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ ఆధారాలతో సహా వెల్లడించింది.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రుల ఫోన్లను గత ప్రభుత్వం ట్యాప్ చేసిన ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయి.ఈ అంశంపై విచారణ జరిపే అవకాశం లేదు. అందుకే మేము సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తున్నాం.కేసీఆర్ ప్రభుత్వం ఏళ్ల తరబడి వేలాది మంది ఫోన్లను ట్యాప్ చేసి ఆ డేటాను భద్రపరచుకున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయాక నవంబరు,డిసెంబరు నెలల్లో ఆ డేటాను ధ్వంసం చేసింది''.అని కేంద్రమంత్రి సంజయ్ అన్నారు.**

ఇదిలా ఉండగా చాలాకాలం విరామం తర్వాత మాజీముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్కతుర్తి సభలో చేసిన ప్రసంగం కిక్కునివ్వలేకపోయింది. ఉద్యమ పార్టీగా,పాలక పార్టీగా సత్తా చాటిన బిఆర్ఎస్ ఒక్క ఓటమితోనే తామునేతికిలబడలేదని ఆ సభతో చెప్పడానికి ప్రయత్నం జరిగింది.పార్టీ కార్యకర్తలలో ఆయన జోష్ నింపలేకపోయారు. తెలంగాణ పట్ల వివక్ష,అసమానతలను నిర్మూలించడంలో విఫలమైనట్టు ఒప్పుకోవడానికి కేసీఆర్ ఇష్టపడలేదు. ఆత్మవిమర్శ చేసుకోకపోవడం మైనస్ పాయింటు. పదేళ్లపాటుళ్ల అప్రతిహతంగా అధికారం చలాయించిన తర్వాత ఓటమికి గల కారణాలపై ఆత్మ విమర్శ ఏ కోశానా లేకపోవడం,ఎదురు దాడి మాత్రమే ఆత్మ రక్షణ సాధనమనోకోవడం కెసిఆర్ పొరపాటు. ఆత్మ స్తుతి పర నింద మినహా మరేమీ లేదు.ఆ సభలో కొంత అసహనం కూడా కేసీఆర్ లో స్పష్టం గా కనిపించింది.తెలంగాణాకు కాంగ్రెసే పెద్ద విలన్ అని కెసిఆర్ బల్లగుల్లద్ది చెప్పటంయా దృచ్ఛికంగా జరగలేదు.తానె ప్రధానమంత్రి అభ్యర్థి అనే చర్చను కూడా గతంలో కేసీఆర్ నడిపించారు. కాంగ్రెస్సే విలన్ అని చెప్పడం ద్వారా బిజెపి విలన్ కాదని ప్రకటించడానికే ప్రకటన చేశారని అందరూ భావించారు.కాంగ్రెస్ పాలనను విమర్శిం చటం, రేవంత్ రెడ్డి పై ధ్వజమెత్తడం సరే! అందులో విశేషమేమున్నది?

2023 ఎన్నికలకుముందు పనిగట్టుకుని విమర్శించిన విలన్ల జాబితా నుంచి బీజేపీ ఎలా మాయమైంది? లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్,బీజేపీలకు సగం సగం స్థానాలు రావడానికి కారణం బిఆర్ఎస్ ఓట్ల మళ్లింపు కారణమనే ఆరోపణలున్నవి. కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థిగా నిర్వచిస్తే, బీజేపీతో కలవడం లేదా సహకరించటం లాంటి అవకాశాలు తోచిపుచ్చడానికి వీలు లేదు. వ్యూహాత్మకమౌనం, అవసరార్థ దాటవేతగా రాజకీయ పరిశీలకులంటున్నారు.లిక్కర కేసులో కవితను నిర్బంధించి కేసులలో పెట్టి కోర్టుల చుట్టూతిప్పడం కేసీఆర్ ను తీవ్ర మనోవేదనకు గురిచేసింది. దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలపై ఉసిగొలుపుతున్నారని అంతకుముందు కాలంలో ఆయన నిప్పులు చెరిగారు.'ఆపరేషన్ ఫామ్ హౌస్' వంటి ఘటనలను కోర్టుల దాకా తీసుకెళ్లి అమీతుమీ తేల్చుకుంటానని కూడా కేసీఆర్ 2022 లో భీషణ ప్రతిజ్ఞ చేశారు. ఇప్పుడు ఆ వేడి లేదు.బీజేపీపై దాడులూ లేవు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద సిబిఐ,ఈడి ఎందుకు దాడి చేయడం లేదని బిఆర్ఎస్ ప్రశ్నిస్తున్నది.కనుక కవిత అరెస్టు,కేసుపై రాజకీయ పోరాటం కాక చేతులు కలపటమే శ్రేయస్కరమని కెసిఆర్ నిర్ణయానికి వచ్చారన్న సందేహానికి ఆస్కారం కలిగించారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పుంజుకుని అధికారంలోకి రావడం బిఆర్ఎస్ కు పెద్ద దెబ్బ.అయితే గ్రామీణ ప్రాంతాల్లోనే ఆ పార్టీ ఎక్కువగా ఓడిపోయింది. హైదరాబాద్,దాని చుట్టుపక్కల వచ్చిన స్థానాలే ఓటమిలోనూ కొంత గౌరవం నిలబెట్టాయి.

ప్రజల తిరస్కారానికి గురయినా,తమ పాలనపై విమర్శ చేసుకోకుండా పది నెలలు కూడా కాకుండానే రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసి తిట్టిపోస్తామంటే ఎలా? అంతకుముందు కాలంలో కేంద్రం ఏమి సహాయం చేయలేదంటూనే ఇప్పుడు మాత్రం తప్పంతా రాష్ట్రా నిది అన్నట్టు మాట్లాడితే ఎలా చెల్లుతుంది? అసలు బిఆర్ఎస్ గా మారడమే కేసీఆర్ చేసిన చారిత్రక తప్పిదం. రజతోత్సవం లాంటి కీలక సందర్భంలో మాట్లాడకుండా దాటేయటంలో అర్థం ఉందా? కేసీఆర్ వాటిని సూచనప్రాయంగా కూడా ప్రస్తావించలేదు.పార్టీలో నాయకత్వపరమైన సమస్యాత్మక అంశాలకు కెసిఆర్ దగ్గర సమాధానం లేదు.వాటిని కదిలించటానికి ఆయన వెనుకడుగు వేస్తున్నారు. ఆ పార్టీ యంత్రాంగం నిర్మాణం లోపాన్ని సూచిస్తుంది.దేశ రాజకీయాలు రాష్ట్రంలో ఇతర కోణాలు అన్ని విస్మరించి కేవలం రేవంత్ రెడ్డిపై మాత్రమే కత్తి కట్టడంట్ట వల్ల కేసీఆర్ లోని 'ప్రతీకార వాంఛ' కు నిదర్శనం. ఉద్యమ కాలంలో కేసీఆర్ తో నడిచిన ఎంతోమంది వ్యక్తులు,శక్తులు కేసీఆర్ కు దూరమయిపోయారు.

రాష్ట్ర విభజన జరిగి పదకొండేండ్ల అనంతరం కూడా కొందరు 'స్పాన్సర్డు మేధావులు' ఆంధ్ర పెత్తనాల గురించి ప్రాంతాల గురించి మాట్లాడుతున్నారు.ఉద్యమపార్టీ ఫక్తు రాజకీయపార్టీగా మార్పు చెందిన తర్వాత ఎవరిపై ఫిర్యాదు చేస్తున్నారు?తమను వదిలేసి మరి ఎవరెవరినో ఇతర పార్టీల నుంచి తెచ్చుకొని పెద్దపీట వేసిన కెసిఆర్ పై ఎందుకు సూటిగా విమర్శించలేకపోతున్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ దౌర్భాగ్యంగా ఇటీవలే ఒక లెఫ్ట్ మేధావి తన అక్కసు వెళ్లగక్కాడు. కేసీఆర్ లేదా కేటీఆర్ ముఖ్యమంత్రి కుర్చీలో ఉన్నపళంగా కూర్చొవాలని మనసావాచా కోరుకుంటున్న 'అపార మేధావుల'లో ఇతను ఒకరు.కేటీఆర్ సీఎం అయితే తప్ప తమ పప్పులుడకవని,తమ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరే అవకాశాలు లేవని వారంతా గట్టిగా నమ్ముతున్నారు.

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

# ప్రైవేట్ ఆస్పత్రులకు రక్షణ కల్పించాలి

## ప్రైవేట్ ఆసుపత్రిపై దాడికి నిరసనగా ర్యాలీ.. శంషాబాద్ డాక్టర్లు బృందం




**రాజేంద్రనగర్ మహా;** రెండు రోజుల క్రితం ప్రవేట్ ఆసుపత్రి పై దాడిని ఖండిస్తూ, శంషాబాద్ డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్లు, హాస్పిటల్స్ సిబ్బంది సోమవారం బస్టాండ్ నుండి ప్రధాన రహదారి గుండ ప్లే కార్డులు చేత పట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సేవ చేయాలని దృక్పథంతో డాక్టర్ వృత్తిని ఎన్నుకుని సేవ చేస్తుంటే. అత్యవసర పర స్థితిలో రోగికి చికిత్స అందిస్తున్నాం. ఆస్పత్రులపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలా దాడులు చేసుకుంటూ పోతే అత్యవసర పరిస్థితులో చికిత్స ఎలా చేయాలన్నారు. డాక్టర్లు పేషెంట్లు భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం ప్రవేటు ఆసుపత్రులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలన్నారు. పలు పార్టీల నాయకులు డాక్టర్లు ఆందోళనకు మద్దతుగా నిలిచారు. కార్యక్రమంలో డాక్టర్లు బృందం, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయకుండా కాలక్షేపం




## తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, మహా:** ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని సోమవారం అమనగల్లు మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీతో తహసీల్దార్ కార్యాలయాలనికి తరలివెళ్లి డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాంగుల పెన్షన్లు పెంచాలని, రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లు చెప్పుకొంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు చెప్పిన ఏ హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, లేదంటే ప్రజలకు క్షమాపణ చెప్పి వెంటనే గద్దె దిగిపోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని ప్రశ్నించారు. రూ.2వేల వృద్ధాప్య పింఛన్ రూ.4వేలు చేస్తామన్నారని, వికలాంగుల పింఛన్ రూ.6వేలు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మోసపూరిత మాయమాటలతో అధికారం లోకి వచ్చి ఆరు గ్యారంటీల పథకాన్ని పూర్తిగా అమలు చేయకుండా కాలక్షేపం చేస్తోందని మండిపడ్డారు.ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలుకు ఈ నెల 30న చలో కొండారెడ్డిపల్లి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు గూడు, కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**హన్మకొండ మహా;** పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో నేడు హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని మడిపల్లి నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను క్షేత్రస్థాయిలో హౌసింగ్ ఎం.డి వి.సి గౌతమ్ , కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పర్యటించారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు హౌసింగ్ ఎం.డీ గౌతమ్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నిర్మాణ దశలో ఉన్న క్షేత్రస్థాయిలో పర్యటించి ఇంటి నాణ్యత తదితర విషయాలను అడిగి తెలుసుకొని లబ్ధిదారు నందునూరి లత ఇంటి నిర్మాణం వద్ద కొబ్బరికాయ కొట్టి లబ్ధిదారులను నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు, హౌసింగ్ ఎం.డీ గౌతమ్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి లబ్ధిదారులకు సూచించారు.

**రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవని లాంటిది**

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా హసన్పర్తి మండలం తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1,2,55,56,65,66 డివిజన్ల, గ్రామాల పరిధిలోని లబ్ధిదారులకు నేడు హసన్పర్తి కెడిఆర్ ఫంక్షన్ హాల్ నందు కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేసారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ బిజెపి నుంచి ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సీతానగరం గ్రామ టిఆర్ఎస్, బిజెపి నాయకులు భారీ ఎత్తున చేరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచండి

## రాష్ట్ర హౌసింగ్ ఏండి విపి గౌతమ్



**హన్మకొండ మహా;** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రాష్ట్ర హౌసింగ్ ఏండి విపి గౌతమ్ అన్నారు. సోమవారం నగరానికి చేరుకున్న ఏం డి బల్దియా పరిధి లోని హన్మకొండ వరంగల్.ప్రాంతాల్లో నిర్మాణాలు కొనసాగుతున్న పలు ఇందిరమ్మ గృహాలను క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్థవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏండి హన్మకొండ పరిధి లోని 31 వ డివిజన్ న్యూ శాయంపేట వరంగల్ పరిధి 33 వ డివిజన్ పరిధి లో గల ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని హౌసింగ్ ఎండి క్షేత్రస్థాయిలో పరిశీలించారు, ఈ సందర్భంగా న్యూ శాయంపేట లో పరిశీలించే క్రమం లో హౌసింగ్ ఏం డి మాట్లాడుతూ పి ఎం ఏ వై (ప్రధాన మంత్రి ఆవాస్ యోజన) లో భాగం గా ఓ టి పి ,జియో ట్యాగింగ్ నమోదు ఆశాజనకం గా లేదని వేగం పెంచాలన్నారు. ఎస్ ఆర్ ఆర్ తోట లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పేమెంట్స్ అకౌంట్లో జమ అవుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరై ఇప్పటివరకు నిర్మాణం మొదలు పెట్టని వారికి నోటీసులు అందజేసి నిర్మాణం మొదలుపెట్టేలా చూడాలని ఆగస్టు 15లోగా నిర్మించబోయే ఇళ్లకు మార్కింగ్ ఇవ్వాలని ఆధార్ వెరిఫికేషన్ తో పాటు ఈ ఎం ఈ వై పోర్టల్ లో ఇళ్లకు సమాచారాన్ని నమోదు చేయడం తో పాటు జియో కోఆర్డినేట్స్ తో సమన్వయం చేసుకొని తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. అంతకు ముందు నగరానికి చేరుకున్న రాష్ట్ర హౌసింగ్ ఎండీ నీ మర్యాదపూర్వకం గా కలిసిన బల్దియా కమిషనర్ పూల మొక్క ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పి డి సిద్దార్థ నాయక్, కార్పొరేటర్ మామిండ్ల రాజు , డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, డి ఈ రవీందర్ , తహసీల్దార్ బావు సింగ్, తదితరులు, పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



## ఎమ్మెల్యే కసిరెడ్డి

**ఆమనగల్లు, మహా:** నులిపురుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా పాఠశాల, కడ్తాల్ ఎస్టీ బాలుర పాఠశాలలో చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు.చిన్నారులు ఆల్బెండజోల్ మాత్ర లు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని వివరించారు.నులిపురుగుల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీబిసి మెంబర్ బాలాజీ సింగ్,బ్లాక్ అధ్యక్షులు యాట నర్సింహా, మండల అధ్యక్షులు జగన్,మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్,ఎస్ఐ వెంకటేష్, నాయకులు వస్పుల జంగయ్య, గుర్రం కేశవులు, ఖాదర్, ప్రసాద్, విజయ్,ఫరిద్,బాబా, మైసయ్య,వైద్యులుమంజుల, దేవి, మైమున బేగం, శ్రీకాంత్,విజయ, సి ఎచ్ ఓ తిరుపతి రెడ్డి, ఎచ్ఈ ఓ చంద్రశేఖర్, నాగేశ్వరి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**రాజేంద్రనగర్, మహా ;** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని, ఆదర్శ కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి, శివ పంచముఖ దేవాలయంలో, బిజెపి నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, స్వామి వారి శ్రావణమాస అష్టోత్తర శత కలాభిషేక సహిత మన్యరుద్రావన ధ్వజస్తంభ పునప్రతిష్టాపనలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులను అభినందించారు. స్వామి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఆనందంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాలనీవాసులు నాయకులు లక్ష్మణ్, కుమారస్వామి, పుణ కృష్ణ, సత్య నారాయణ, సురేష్. రవి, బాలరాజ్, శ్రీశైలం,నరేష్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, బబ్లూ, ఎన్ను శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు వారంలోగా పరిష్కారం చూపాలి

## జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**వరంగల్ మహా;** ప్రజావాణి ఫిర్యాదులకు వారంలోగా పరిష్కారం చూపాలని జీ డబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయా విభాగాల ఉన్నతాధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తూ పెండింగ్ లో ఉండకుండా చూడాలని, 24 గం.లోగా శానిటేషన్ విభాగానికి అందిన ఫిర్యాదు లు పరిష్కారం కావాలని, గార్బేజ్ బిన్ లు లిఫ్ట్ చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, వెంటనే అట్టి సమస్య పట్ల దృష్టి సారించాలని అన్నారు. శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పన్నుల విభాగానికి చెందిన ఈ వారం లో స్వీకరించిన ఫిర్యాదులు పెండింగులో ఉండకుండా వచ్చేవారం లోగా పరిష్కరించబడాలని తెలిపారు. ఓపెన్ ప్లాట్స్ లో పిచ్చి మొక్కలు చెత్త చెదారం ఉండడం వల్ల వర్షాకాలం నేపద్యం లో దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అలాంటి ప్లాట్ లను శుభ్రం చేసుకునేలా యాజమాన్యాలకు సూచించాలని తెలిపారు. ఈనెల 21 వరకు నగరం లో వివిధ ప్రాంతాల్లో బోనాలు పండుగలు జరుగుతున్న నేపద్యంలో సంబంధిత ఆలయ ల వద్ద ఎలక్ట్రికల్ శానిటేషన్ ఏర్పాట్ల తో పాటు డస్ట్, పారిశుద్ధ్యం నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు సమన్వయం తో పనిచేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా 1.ఇంజనీరింగ్....23, 2.హెల్త్ & సానిటేషన్.....11 3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...09, 4.టౌన్ ప్లానింగ్...44, 5.హార్టికల్చర్....02, 6.ఎలక్ట్రికల్.....02 మొత్తం.... 91 గా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహీంధర్ రవీంద్ర రాడేకర్, సిహెచ్ ఓ లు రమేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, వింగ్ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు






# రెండు పడకల గదుల గృహ సముదాయాన్ని పరిశీలించిన కలెక్టర్, కమిషనర్ ఎమ్మెల్యే

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం తిమ్మాపూర్ లో రెండు పడకల గదుల గృహ సముదాయాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మున్సిపల్ కమిషనర్చా హత్ బాజ్ పాయి లతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి పరిశీలించారు. 320 2bhk సముదాయాన్ని త్వరలో ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చే ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు అందజేయుటకు గాను ప్రణాళికలు సిద్ధం చేయుటలో భాగంగా ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రామిరెడ్డి, హౌసింగ్ పిడి గణపతి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, వార్డ్ నెంబర్ జ్యోతి ,ఎలక్ట్రిసిటీ ఏఈ, మున్సిపల్ ఏఇ, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

## ప్రతి ఇంటికి రెండు మొక్కలు నాటాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, మహా :** నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో కోకాపేట్ లో ని చెరువులో సోమవారం వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాన్ని ధ్రువంష్ సంస్థ,జెమిని ఫ్రీడమ్ ఆయిల్ భాగస్వామ్యంతో నిర్వహించారు. నార్సింగిలోని కొత్త చెరువు, కోకాపేట సరస్సు పునరుద్ధరణ కోసం హెచ్ఎండిఏ తో ధ్రువంష్ సంస్థ అవగాహన ఒప్పందం కుదుర్చుకన్నారు. సరస్సు పునరుద్ధరణ పనులలో భాగంగా జంగిల్ క్లియరెన్స్, పాక్షికంగా పూడికతీత పనులు, మొక్కలు నాటడం, సోలార్ కెమెరాలు, గేట్లు, సెక్యూరిటీ గార్డు కంటైనర్లు, ఫ్లోటింగ్ ఎరేటర్లు, ఫ్లోటింగ్ ట్రీట్ మెంట్ వెట్ ల్యాండ్స్ వంటివి ఏర్పాటు చేశారు. ధ్రువంష్ సంస్థ నీటిపారుదల శాఖ నుండి సలహాలు తీసుకుంటూ, హెచ్ఎండిఏ లేక్ ప్రొటెక్షన్ కమిటీ పర్యవేక్షణలో ఈ పనులను చేపడుతోందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాలుపంచుకుని, చెరువుల పునరుద్ధరణకు సలహాలు, మార్గదర్శకత్వం అందించాలని ప్రకాష్ గౌడ్ కోరారు. కార్యక్రమం మండల్ పార్టీ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్ ,ఎక్స్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ ముంగి జైపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ధ్రువ సంస్థ సభ్యులు, ఫ్రీడమ్ ఆయిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వి.ఐ.పిలు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిధి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని తెలిపారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. వేదికను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. వేడుకల్లో శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ సునీల్ కుమార్, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ.కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

## జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కె. శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 61 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి వాసికి జైలు శిక్ష ఖరారు

- ప్రేమ, పెళ్లి పేరుతో శారీరకంగా వాడుకున్న వ్యక్తిపై ఎస్సీ,ఎస్టీ న్యాయమూర్తి కొరడా
- 2 సంవత్సరాల 3 నెలలు జైలు శిక్ష, 12000 జరినామా
- ఎస్సై రాజశేఖర్ కు మంచిర్యాల డీసీపీ భాస్కర్ ప్రశంసలు

**మంచిర్యాల, మహా :** మందమర్రి పట్టణ వాసి ఎదునూరి సుధాకర్ కు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయమూర్తి కుమార్ వివేక్ 2 సంవత్సరాల 3 నెలల జైలు శిక్ష, 12 వేల రూపాయల జరినామ విధించినట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... గత 2020 సంవత్సరంలో లంబాడి (ఎస్టి) కులానికి చెందిన 22 సంవత్సరాల యువతితో ఎదునూరి సుధాకర్ 2016 నుండి ప్రేమ వ్యవహారం నడిపి పెళ్లి చేసుకుంటానని నమ్మించి, శారీరకంగా వాడుకుని మోసం చేశాడని తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు, 20 డిసెంబర్ 2020 నాడు అప్పటి మందమర్రి ఎస్ఐ ఎల్ భూమేష్ కేసు నమోదు చేశారని వెల్లడించారు. ఆ తర్వాత బెల్లంపల్లి ఏసీపీ ఎం.ఎ. రెహమాన్ విచారణ చేపట్టి, నిందితుడిపై సెక్షన్లు 376(2)(ఎన్), 417, 420 ఐపీసీతో పాటు సెక్షన్ 3(2)(వీ) ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఛార్జ్‌షీట్ దాఖలు చేశారని వివరించారు. కాగా ఇట్టి కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముస్కు రమణారెడ్డి 14 మంది సాక్షులను హాజరుపరిచి నేరాన్ని ఆధారాలు, సాక్ష్యాలను ప్రవేశపెట్టి నిరూపించినట్లు పేర్కొన్నారు. వీటన్నిటిని పరిశీలించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి, నిందితుడికి సెక్షన్ 417 ఐపీసీ కింద 3 నెలల సాధారణ జైలు శిక్ష, 2,000 జరిమానా, అలాగే సెక్షన్ 420 ఐపీసీ సెక్షన్ కింద, 2 సంవత్సరాల జైలు శిక్ష, 10,000 జరిమానను చెల్లించని పక్షంలో అదనంగా 3 నెలల జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కేసులో న్యాయం జరిగేలా కృషి చేసిన మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, లైసెన్ అధికారి, సీడీవోలను డీసీపీ మంచిర్యాల భాస్కర్ ప్రశంసించారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాం: మంత్రి శ్రీధర్ బాబు

- బిఆర్ఎస్ పాలనలో కుంటుపడిన ప్రజా సంక్షేమం
- పేద ప్రజల కోసమే సన్న బియ్యం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, గ్యాస్ సబ్సిడీ
- కాంగ్రెస్ పాలనలో మార్పు చేసి చూపించాం మంథని నియోజకవర్గ ప్రజల స్ఫూర్తి.. సన్నబియ్యం పథకం..
- అవివేకుల విమర్శలు పట్టించుకోం
- కాటారం సబ్ డివిజన్ రేషన్ కార్డుల పంపిణీ లో మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం, మహా :** కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కొంటూ పడడం ప్రజల సంక్షేమం పట్టించుకోలేదని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం కాటారం మండల కేంద్రంలో రేషన్ కార్డుల పంపిణీ, మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం, పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కాంగ్రెస్ పాలన పాలనలో మార్పు చేసి చూపించామని, బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దింపిందని ప్రజల సమస్యలను పట్టించుకోలేదని ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్, పేద ప్రజలకి ఇవ్వలేదని శ్రీధర్ బాబు విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి, సన్న బియ్యం పంపిణీ పథకాలు ప్రజల కోసం చేపట్టామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని శ్రీధర్ బాబు కోరారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని వ్యక్తులు అవాకులు చెవాకులు మాట్లాడుతూ పత్రికలలో పేర్లు రావడానికి కోసం విమర్శిస్తుంటారని శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు. కాటారం సబ్ డివిజన్లో 4 వేల మందికి లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్, అష్ట ఉపాధిహామీ కౌన్సిల్ సభ్యులు దండు రమేష్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, సింగిల్ విండో చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి,ఐదు మండలాల తహసీల్దారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో పామాయిల్ పెంపకానికి అత్యధిక ప్రోత్సాహం**

రాష్ట్రంలో రైతులకు రెండు రకాల ఆదాయాన్నిచ్చే పామాయిల్ చెట్ల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రైతులు ఈ దిశగా ముందుకు సాగాలని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు మండలంలోని ధన్వాడ గ్రామంలో శ్రీధర్ బాబు సొంత భూమి నాలుగు ఎకరాలలో పామాయిల్ మొక్కలనునాటారు. అమ్మాయిలు చెట్ల పెంపకం ద్వారా నాలుగేళ్లకు పామాయిల్ తో ఆదాయం నాలుగేళ్లలో అంతర పంటగా మిర్చి పత్తి పంటల ద్వారా ఆదాయం పొందవచ్చునని అన్నారు. అమ్మాయిలు మొక్కల పెంపకానికి ఎస్సీ, ఎస్టీ, బి సి రైతులకు సబ్సిడీ ఉందని రైతులు వినియోగించుకోవాలని కోరారు.


# నేటి నుండి 8 రోజులపాటు మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలు

## మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్



**మందమర్రి, మహా :** మందమర్రి ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్ మెంట్ లలో నేటి నుండి 8 రోజులపాటు మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మందమర్రి జిఎం జి దేవేందర్ వెల్లడించారు. సోమవారం జిఎం కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఐఈడి (ఎస్సీ) కిరణ్ కుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్, సీనియర్ పిఓ బొంగోని శంకర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ 12 ఆగస్టు నుండి 20 ఆగస్టు వరకు గనులు, డిపార్ట్మెంట్లలో మల్టీ డిపార్ట్ మెంట్ సమావేశాలు అధికారులతో నిర్వహిస్తున్నట్లు వివరించారు. 202425 సంవత్సరంలో కంపెనీ సాధించిన అంశాలు, 202526 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు సాధించిన వివరాలు,భూగర్భ గనుల యంత్రముల వినియోగం. ఉద్యోగుల అటెండెన్స్,సింగరేణి సంస్థలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి కార్మికులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మన ప్రణాళికలు తదితర అంశాల గురించి చెప్తుతూ, కార్మికుల నుండి సూచనలు తీసుకుంటామని జి ఎం దేవేందర్ స్పష్టం చేశారు.

# చిల్డ్రన్స్ పార్క్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం, మహా :** కాటారం మండలంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండల కేంద్రంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీపాద చిల్డ్రన్ పార్క్ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అలాగే అంకుషాపూర్, నస్తురుపల్లి గ్రామాల్లో ఒక్కోటి రూ.50 లక్షల చొప్పున, మొత్తం రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.చిదినేపల్లి, గుండ్రాత్‌పల్లి, దామెరకుంట, రేగులగూడెం, వడిపిలవంచ, బూడిదపల్లి, ఇబ్రహీంపల్లి గ్రామాల్లో రూ.84 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు చేశారు.అలాగే కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంకు రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న మరమ్మత్తు పనులను శంకుస్థాపన చేశారు. కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో రాష్ట్ర ఐటీ శాఖ, పరిశ్రమల మాత్యులు శ దుద్దిల్ల శ్రీధర్ బాబు మెగా ఆయిల్ ప్లాంటేషన్ ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగింది. జిల్లా ఉద్యాన శాఖ అధికారి, ఏ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో, తన సొంత వ్యవసాయ క్షేత్రంలో 11 ఎకరాలలో ఆయిల్ పామ్ పంటని మొదటగా మొక్క నాటి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల చాలా రకమైనటువంటి చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని, రైతులకి ఆర్థికంగా ఎదిగే అవకాశాలను చాలా వరకు కల్పిస్తుందని, నీటి వసతి కలిగిన ప్రతి రైతు ప్రత్యామ్నాయ పంటల వైపుగా ఈ ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన తెలపడం జరిగింది. రైతులు ఈ ఆయిల్ పామ్ పంటలో అంతర పంటలుగా మిరప, పత్తి, మొక్కజొన్న మరియు ఇతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంది గనుక రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈ పంటని ప్రోత్సాహాలు కల్పిస్తూ రైతులకి వెన్నదన్ను గా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్, ఉద్యాన శాఖ అధికారి మని, మాజీ ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, పిఎసిఎస్ డైరెక్టర్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించే వారికి ప్రోత్సహిస్తాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ మహా;** క్రీడల్లో రాణించే పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రోత్సాహం అందించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెఎన్ ఎస్ గ్రౌండ్లో నిర్వహించిన లాన్ టెన్నిస్ పోటీల్లో డబుల్స్ విభాగంలో విజేతలుగా నిలిచిన ఏ. ఆర్ ఏసీపీ నాగయ్య, రిజర్వ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ ను పోలీస్ కమిషనర్ సోమవారం సీపీ క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిరంతరం విధి నిర్వహణలో బిజీగా వుండే పోలీసులకు క్రీడలు అటవీడుపుగా వుండటంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని. ముఖ్యంగా క్రీడల్లో రాణించే వారికి శాఖపరమైన ప్రోత్సాహకాలతో పాటు నగదు రివార్డ్ లను అందజేయడం జరుగుతుందని సీపీ తెలిపారు.

# చదువుతో పాటే ఆరోగ్యం అవసరం

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, మహా:** చదువుతో పాటే ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ఆరోగ్యం బాగుంటేనే మంచి చదువులు అబ్బుతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ లోని ప్రభుత్వ హైస్కూల్లో షాద్ నగర్ వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయ లక్ష్మీ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ స్వయంగా విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. నులి పురుగులతో ఒక్కొక్కసారి ప్రాణాంతకమైన సమస్యలు కూడా వస్తాయనీ రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే సమస్యగా ఉంటాయన్నారు. ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారనీ నులి పురుగులు, కొంకి పురుగులు, కొరడా పురుగులు, బద్దె పురుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు.. ఇలా పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయన్నారు. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది రెండుసార్లు జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోందనీ సోమవారం ఆగస్టు 11న మాత్రలు వీడల్లో భాగంగా తాను మీ పాఠశాలకు వచ్చానని అన్నారు. ఈ మాత్రలు వేసుకొని వారికి 18న మాప్‌అప్ డేగా తప్పని సరిగా నులి పురుగుల మాత్రల పంపిణీకి చేయనున్నారనీ శంకర్ పేర్కొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలి



## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లాలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. సోమవారం మంచిర్యాల జిల్లా సమీకృత కార్యాలయ భవన సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నాటి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జరగనున్న వేడుకలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన వారి జాబితా ఈ నెల 13వ తేదీలోగా సిద్ధం చేయాలని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం, బ్యాండ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, నస్పూర్ మండల తహశీల్దార్ సంయుక్త ఆధ్వర్యంలో కుర్చీల ఏర్పాటు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయఉద్యానవన, అటవీ, ఐ.సి.డి.ఎస్., పశుసంవర్ధక మత్స్యశాఖ, వైద్యఆరోగ్య, భూభారతి, గ్రామీణాభివృద్ధి, విద్యవయోజన విద్య, సంక్షేమశాఖలు, బ్యాంకర్స్ ఆధ్వర్యంలో సైబర్అమ్ఆర్థిక అక్షరాస్యత సంబంధించి ప్రగతి వివరాలతో స్టాళ్ళు ఏర్పాటు చేయాలని తెలిపారు. సందేశం రూపొందించడం కొరకు అన్ని శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను ఈ నెల 12వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అధికారులు, అనధికారులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశంసా పత్రాల పంపిణీ, పతాక ఆవిష్కరణ, వేదిక అలంకరణ, పుష్పగుచ్ఛాలు, వేదిక తయారీ, టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టమ్, మైక్, ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ఏర్పాట్లు, అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని, వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెహికల్ ట్రాకింగ్ ఆప్ పై ఎస్ఐలకు అవగాహన అవసరం

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**వరంగల్ మహా :** వెహికల్ ట్రాకింగ్ అప్లికేషన్(ఆప్) పై శానిటరీ ఇన్స్పెక్టర్ లకు అవగాహన అవసరం అని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐ సి సి సి కేంద్రం ను కమిషనర్ ఆకస్మికం గా సందర్శించి వాహనాల ట్రాకింగ్ తీరును అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకొని సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సానిటరీ ఇన్స్పెక్టర్లకు వెహికల్ ట్రాకింగ్ ఆప్ పై అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని నగర పరిధిలో ఉన్న అన్ని శానిటేషన్ వాహనాలను ఐదు జోన్లుగా విభజించి ఆయా జోన్లకు సానిటరీ ఇన్స్పెక్టర్ తో పాటు ఒక ఆపరేటర్ ను కేటాయించి సానిటేషన్ కు చెందిన వాహనాలు పనిచేస్తున్నాయా? లేదా? అట్టి వాహనాల కదలికలు గమనించాలని ఒక వేళ వాహనం లో కదలిక లేకపోతే ఎందుకు కదలడం లేదో అందుకు గల కారణాలను విశ్లేషించాలని ఒకవేళ మరమత్తులు అవసరమా తదితర విషయాలు నమోదు చేసుకోవాలని అన్ని శానిటేషన్ వాహనాల కండిషన్ (స్థితిగతులు)నమోదు చేసుకొని మంగళ వారం లోగా సమగ్ర సమాచారం తో కూడిన రిపోర్ట్ తనకు అందజేయాలని కమిషనర్ అన్నారు.

**వెహికల్ షెడ్ ను ఆకస్మిక తనిఖీ**

హన్మకొండ లోని బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఇటీవల రెండు పడక గదుల ఇండ్లు కేటాయించిన నేపథ్యంలో ఆ ప్రాంతంలో గుడిసెలను తొలగింపజేసిన క్రమంలో అక్కడ సానిటేషన్ కు సంబంధించిన వాహనాలను పార్కింగ్ చేయాలని కమిషనర్ సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ లు రవికుమార్, మాధవి లత, డి ఈ లు కార్తీక్ రెడ్డి, రాగి శ్రీకాంత్, ఏ ఈ లు సరిత, ఫణి సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు

# నులి పురుగులతో పిల్లల్లో రక్తహీనత

## షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి

పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే తల్లిదండ్రులకు సంతోషం. ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తతతో ఉండాలనీ షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతోందనీ ఆరోగ్య సమాజం కోసం ఎన్ని చర్యలు చేపట్టినా ఇంకా అనారోగ్య సమస్యలతో సతమతమవతున్నారనీ అలాంటివారికి వైద్యారోగశాఖ ఆరోగ్య సూచనలు సలహాలు ఇస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారనీ నులి పురుగులు, కొంకి పురుగులు, కోరడా పురుగులు, బద్దె పరుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు ఇలా మన పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయి. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, డంగు శ్రీనివాస్ యాదవ్, అగ్గనూర్ బస్వం, శ్రీనునాయక్, పురుషోత్తం రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, సయ్యద్ ఖదీర్, హెల్త్ సూపర్వైజర్లు అమృత, సువర్ణ, స్వప్న, సుందరి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# యూరియా ప్రక్క దారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్


**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా ఉందని, యూరియా ప్రక్క దారి పట్టకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం మంచిర్యాల జిల్లా సమీకృత కార్యాలయ భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు, జిల్లా ఉద్యానవన అధికారి అనిత, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, కృత్రిమ కొరత సృష్టించడం, యూరియాను ప్రక్క దారి పట్టించడం వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూరియా అధిక మొత్తంలో కొనుగోలు చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం జిల్లాలో చేస్తున్న పత్తి సాగు విస్తీర్ణానికి అనుగుణంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, అంచనా పంట దిగుబడి కంటే కొనుగోలు అధికంగా జరుగుతుందని, ఈ క్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు పంట సాగు, దిగుబడి సంబంధించి రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 31 లోగా వరి ధాన్యం సాగు ప్రారంభించాలని, సాగు ప్రారంభం కాని పక్షంలో ఇతర పంటల సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పత్తి పంట సాగులో అంతర పంటగా మునగ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, మునగ అంతర పంట సాగుకు ఉపాధిహామీ పథకం క్రింద గుంతలు, మొక్కలు నాటడం, నీటి సరఫరాకు సంబంధించి నగదు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం 70 ఎకరాల నుండి 300 ఎకరాలకు పెరిగిందని, అవసరం ఉన్న చోట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. మొక్కజొన్నతో పాటు కందులు, పెసలు, మినుముల పంట సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ విస్తీర్ణంలో నమోదు చేసుకున్న విస్తీర్ణం కంటే సాగు విస్తీర్ణం తక్కువగా ఉందని, ఈ విషయంపై అధికారులు దృష్టి సారించాలని, ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పోడు భూములలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. వరి ధాన్యం పంట కోత నవంబర్ మొదటి వారం నుండి ప్రారంభించేందుకు అనుగుణంగా సాగు చేసేలా రైతులకు వివరించాలని, తద్వారా డిసెంబర్ నెలలో అకాల వర్షాల నుండి పంటను కాపాడుకునేందుకు వీలు ఉంటుందని స్పష్టం చేశారు. రైతు భీమా పథకంలో రైతుల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, రైతు భీమా లబ్దిదారులకు జాతీయ కుటుంబ సంక్షేమ పథకం క్రింద 1850 సంవత్సరాల వయస్సు వరకు పరిహారం వస్తున్నందున, లబ్దిదారులు సంబంధిత తహశిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మ్యాట్రిక్స్ సి.ఈ.ఓ. ఉదయ్కుమార్, సంబంధిత అధికారులు, మ్యాట్రిక్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ మహా;** నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ధర్మారం జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ నులిపురుగుల మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా లక్ష 98 వేల మంది బాలబాలికలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్నట్లు చెప్పారు. ఒక సంవత్సరం నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ నులి పురుగుల వల్ల ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తహీనత తదితర అనారోగ్య రుగ్మతలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మాత్రలను తీసుకోవడం వల్ల రక్తహీనతను నిర్మూలించడంతో పాటు పోషకాహార ద్వారా వ్యాధినిరోధక శక్తిని మెరుగుపడుతుందని కలెక్టర్ కు తెలిపారు. ముఖ్యంగా ఈ నులిపురుగులు అపరిశుభ్రమైన ఆహారం, కలుషితమైన నీరు తీసుకోవడం వల్ల నులి పురుగులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కొని ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. ఒకవేళ ఈ రోజు పొరపాటున సదరు మాత్రలు తీసుకొని వారికి మరల ఆగస్టు 18వ తేదిన మాప్ అప్ కార్యక్రమం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మాత్రల వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. జ్వరం ఉన్నపుడు ఈ మాత్రలను తీసుకోకూడదన్నారు. అనంతరం ధర్మారం అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి చిన్నారులకు స్వయంగా అల్బెన్డజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివ రావు, డిడబ్ల్యూ ఓ రాజమణి, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్, కొమురయ్య, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపిడిఓ శ్రీనివాస్, డాక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## స్టాక్ మార్కెట్ క్రాష్

### రాబర్ట్ కియోసాకి హెచ్చరిక

రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత 'రాబర్ట్ కియోసాకి' ఇప్పటికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థితిని గురించి హెచ్చరించారు. ఇప్పుడు తాజాగా స్టాక్ మార్కెట్ క్రాష్ సూచికలు స్టాక్‌లలో భారీ పతనాన్ని సూచిస్తున్నాయని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ట్వీట్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ''స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాలను చూసిస్తున్నాయి. స్టాక్‌లలో భారీ పతనం గురించి హెచ్చరిస్తున్నాయి. అయితే బంగారం, వెండి, బిట్‌కాయిన్ యజమానులకు శుభవార్త'' అని రాబర్ట్ కియోసాకి ట్వీట్ చేశారు. అమెరికా అధ్యక్షుడి ప్రతీకార సుంకాలు పెట్టుబడిదారుల్లో కొంత భయాన్ని రేకెత్తించాయి. ఈ కారణంగానే స్టాక్ మార్కెట్లు నష్టాలను చవిచూస్తున్నాయి. ఈ సమయంలో స్థిరమైన రాబడి కోరుకునేవారు మాత్రం బంగారం, వెండి వంటివాటిలో మాత్రమే కాకుండా బిట్‌కాయిన్‌లో కూడా ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఇది మంచి రాబడని తీసుకొస్తుందని. రాబోయే ఆర్థిక మాంద్యం సమయంలో ఇవే కాపాడతాయని కియోసాకి పేర్కొన్నారు.

**డొనాల్డ్ ట్రంప్ గ్రేట్!**

అమెరికన్లలో అత్యంత ప్రాచుర్యం పొందిన 401(కె) రిటైర్మెంట్ ప్లాన్ల బ్యాలెన్స్‌లలో ఉన్న నిధులను డిజిటల్ ఆస్తులలో పెట్టుబడి పెట్టడానికి అనుమతించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. దీనిని రాబర్ట్ కియోసాకి ప్రశంసించారు. బిట్‌కాయిన్ కొనుగోలుకు ప్రజలు తమ రిటైర్మెంట్ పొదుపును ఖర్చు చేయడానికి ట్రంప్ అనుమతించడం గొప్ప వార్త. ఆయన గొప్ప అధ్యక్షుడు, గొప్ప నాయకుడు. మీరు బిట్‌కాయిన్ సేవ్ చేస్తున్నారా?' అని ట్వీట్ చేశారు.

# మందుబాబులకు ఇక ఇంటి వద్దకే మద్యం: స్విగ్గీ రెడీ

ఇంట్లో స్టాక్ పెట్టుకోవాల్సిన అవసరం లేదు.. చాంతాడంత క్యూలలో నిలుచోవాల్సిన పనిలేదు. రోజూ వైన్ షాప్‌లో కనపడుతుంటే జనం అదోలా చూస్తారనే సంకోచాలక్కర్లేదు. దర్జాగా కాలు మీద కాలేసుకుని ఇంట్లో కూర్చుని కావాల్సిన మందు తెప్పించుకోవచ్చు. అంతేనా, దానితో కలిపి లాగించే సైడ్ డిష్‌లు కూడా ఒకేసారి అందుకోవచ్చు. మరి మందుబాబుల ఇలాంటి కల సాకారం కావాలంటే.. ఆన్‌లైన్‌లో మద్యం అమ్మకాలు షురూ కావాలి. ఈ దిశగా ఇప్పటికే పలు రాష్ట్రాలు ముందడుగేశాయి. ఒడిశా పశ్చిమ బెంగాల్‌లు మద్యం హోమ్ డెలివరీని అనుమతిస్తున్న తొలి రెండు భారతీయ రాష్ట్రాలుగా ఘనత దక్కించుకున్నాయి. ఇదే కోవలో స్విగ్గీ, జొమాటో బిగ్‌బాస్కెట్ వంటి ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఆన్ లైన్ మద్యం అమ్మకాలను అనుమతించే అవకాశాన్ని అనేక ఇతర రాష్ట్రాలు కూడా పరిశీలిస్తున్నాయి. ఈ రాష్ట్రాల్లో కర్ణాటక, హర్యానా, పంజాబ్, తమిళనాడు, గోవా, కేరళ, కేంద్ర పాలిత ప్రాంతం ఢిల్లీ లు ముందు వరుసలో ఉన్నాయి. వీటిలో కేరళ మరింత చురుకుగా ఈ విషయంపై చర్చిస్తోందని రేపో మాపో దీనిపై నిర్ణయం తీసుకోవచ్చునని తెలుస్తోంది. కేరళ స్టేట్ బేవరేజెస్ (మార్కెటింగ్ - మాన్యుఫ్యాక్చరింగ్) కార్పొరేషన్ లిమిటెడ్ (బిఇవిసిఒ) రాష్ట్రంలో ఆన్‌లైన్




అమ్మకాల ద్వారా మద్యం ఇంటికి డెలివరీ చేసే ప్రతిపాదనను ఇటీవలే ముందుకు తెచ్చింది. కేరళలో ఆన్ లైన్ లో మద్యం అమ్మకాలను సులభతరం చేయడానికి అబ్కారీ చట్టాన్ని సవరించే గతంలో రాష్ట్ర ప్రభుత్వం తోసిపుచ్చినప్పటికీ, బిఇవిసిఒ ఈ ప్రతిపాదనను మరోసారి తెరపైకి తెచ్చింది. గత జూలైలో బిఇవిసిఒ ఎండి హర్షిత అత్తలూరి ఈ ప్రతిపాదనను ఎక్సైజ్ శాఖకు సమర్పించారు. ఆన్‌లైన్‌లో మద్యం డెలివరీ కోసం ఫుడ్, కిరాణా డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ నుంచి తాము ప్రాజెక్ట్ ప్రతిపాదనను అందుకున్నట్లు అత్తలూరి చెప్పారు. 'ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోదిస్తే, మేం టెండర్ ప్రక్రియను ప్రారంభిస్తాము. ఎవరు తక్కువ మొత్తాన్ని బిడ్ చేస్తారో వారికి బిడ్ ఇవ్వడం జరుగుతుంది. ఈ ప్రతిపాదన ప్రకారం, 23 సంవత్సరాలు నిండిన వ్యక్తి మాత్రమే మద్యం కోసం ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయవచ్చు. వయస్సును నిర్ధారించడానికి ఐడీని తనిఖీ చేస్తారు. మా అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉన్న అన్ని రకాల ఉత్పత్తులు కూడా ఆన్ లైన్ లో విక్రయాలు జరుగుతాయి,' అని హర్షిత అత్తలూరి చెబుతున్నారు. రిటైల్ అవుట్‌లెట్‌లలో రద్దీని నివారించడమే ఈ ప్రతిపాదన వెనుక ఉన్న ముఖ్య కారణం. కేరళలో మద్యం దుకాణాల ముందు పొడవైన క్యూలు కనపడడం సర్వసాధారణం, పలు చోట్ల ఇది ట్రాఫిక్ రద్దీకి కూడా దారితీస్తుంది. తమిళనాడు వంటి 4700 మద్యం దుకాణాలు ఉన్న రాష్ట్రాల మాదిరిగా కాకుండా, కేరళలో కేవలం 283 దుకాణాలు మాత్రమే ఉన్నాయి. దీనివల్ల పొడవాటి క్యూలు, రద్దీ ఏర్పడుతుంది. ఆన్ లైన్ అమ్మకాలు చురుకుగా మారిన తర్వాత, విక్రయాల్లో గణనీయమైన భాగం ఆన్ లైన్ అమ్మకాల ప్లాట్‌ఫామ్‌కు మళ్లుతుంది. ఇది అవుట్‌లెట్‌ల ముందు రద్దీని గణనీయంగా తగ్గిస్తుంది' అని అత్తలూరి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మద్యం హోమ్ డెలివరీ ఆదాయాన్ని కూడా పెంచుతుందని కూడా బిఇవిసిఒ ఆశిస్తోంది. ఇప్పటికే అనేక రకాల చర్యల ద్వారా మద్యం మీద ఆదాయాన్ని ఇబ్బడిముబ్బడిగా పెంచుకుంది కేరళ రాష్ట్రం. గత 2016-17లో మద్యం నుంచి వచ్చిన ఆదాయం రూ.8778.29 కోట్లు కాగా కేవలం ఏడేళ్ల కాలంలో..గత 2024-25లో, మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం రూ.19,700 కోట్లు కావడం దీనికి అద్దం పడుతోంది. అయితే 'ఆన్ లైన్ అమ్మకాలతో ఈ ఆదాయం మరింత అసాధారణ రీతిలో పెరుగుతుందని తాము ఆశిస్తున్నాం అంటున్నారు హర్షిత అత్తలూరి అయితే ఈ ప్రతిపాదనను గతంలో పరిశీలించి తిరస్కరించామని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. 'మద్యం అమ్మకం అనేది 1953 నాటి చట్ట నిబంధనల ప్రకారం జరుగుతోంది. రాష్ట్రంలో ఆన్‌లైన్ అమ్మకాలను ప్రవేశపెట్టాలంటే, అందుకు అనుగుణంగా చట్ట సవరణలు చేయాలి అంతేకాకుండా తదనుగుణంగా నియమాలను రూపొందించాలి. అన్నింటికన్నా ముందు దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలి' అని ఎక్సైజ్ అధికారులు అంటున్నారు. కోవిడ్ సమయంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వం వర్చువల్ క్యూ సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్‌లో మద్యం అమ్మకాన్ని ప్రవేశపెట్టింది. దీని కోసం ఒక అప్లికేషన్ కూడా అభివృద్ధి చేసింది. మద్యం వనరు ప్రధాన ఆదాయ మార్గంగా ఉన్న తరుణంలో కోవిడ్ కాలపు అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కేరళ ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవచ్చుననే అభిప్రాయాలు వస్తున్నాయి. ఇదే జరిగితే పొరుగు రాష్ట్రమైన కేరళలో ఆన్‌లైన్ విక్రయాలు ప్రారంభమై భారీ ఆదాయం కళ్ల జూస్తే.. ఆదాయం కోసం అవురావురు మంటున్న మన తెలుగు రాష్ట్రాలు సైతం అదే బాటలో నడిచే అవకాశం లేకపోలేదు.

## ఖాతాలో మినిమమ్ బ్యాలెన్స్ రూ.50వేలు

### స్పందించిన ఆర్‌బీఐ గవర్నర్

సేవింగ్స్ ఖాతాలో మినిమమ్ బ్యాలెన్స్ రూ. 50వేలు ఉండాలని, ఐసీఐసీఐ బ్యాంక్ సంచలన ప్రకటన చేసింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తాయి. బ్యాంకుల మినిమమ్ బ్యాలెన్స్ విషయంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ 'సంజయ్ మల్హోత్రా' స్పందించారు. ఒక ఖాతాదారుడు తన ఖాతాలో ఎంత మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ చేయాలనేది పూర్తిగా ఆ బ్యాంకుల పరిధిలోకే వస్తుంది. కొన్ని బ్యాంకులు మినిమమ్ బ్యాలెన్స్‌ను రూ. 50వేలు, మరికొన్ని రూ. 10వేలు, ఇంకొన్ని రూ. 2వేలుగా నిర్ణయించుకున్నాయి. కొన్ని బ్యాంకులైతే మినిమమ్ బ్యాలెన్స్ విషయంలో ఎలాంటి నియమాలను సూచించదు. ఇదంతా సదరు బ్యాంక్ తీసుకునే నిర్ణయమే అని, ఈ అంశం ఆర్‌బీఐ పరిధిలోకి రాదని సంజయ్ మల్హోత్రా గుజరాత్‌లో జరిగిన ఆర్థిక చేరిక సమావేశంలో స్పష్టం చేశారు.



ఐసీఐసీఐ బ్యాంక్ మినిమమ్ బ్యాలెన్స్

మెట్రో, పట్టణ శాఖలలోని వినియోగదారులు తమ ఖాతాలో మినిమమ్ బ్యాలెన్స్ రూ. 50,000 ఉండేలా చూడాలి. సెమీ అర్బన్ ప్రాంతాలలో వినియోగదారులు తమ ఖాతాలో మినిమమ్ బ్యాలెన్స్ రూ. 25,000 ఉండేలా చూడాలి గ్రామీణ ఖాతాదారులు తమ ఖాతాలో మినిమమ్ బ్యాలెన్స్ రూ. 10,000 ఉంచాలి.

## టెస్లా రెండో షోరూం ప్రారంభం

టెస్లా ముంబైలో తన మొదటి షోరూం ప్రారంభించి.. ఇండియన్ మార్కెట్లో 'మోడల్ వై' ఎలక్ట్రిక్ కారును లాంచ్ చేసింది. ఇప్పుడు ఢిల్లీలో రెండో షోరూమ్ ప్రారంభించింది. భారతదేశంలో రెండవ టెస్లా అవుట్‌లెట్ ఢిల్లీలోని ఏరోసిటీలోని వరల్డ్‌మార్క్ 3 వద్ద ఉంది. 8,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ కొత్త షోరూమ్ వద్ద, నాలుగు సూపర్‌చార్జర్‌లు కూడా ఉన్నాయి. నోయిడా, హారిజన్ సెంటర్, సాకేత్ వంటి ప్రదేశాలలో సూపర్‌చార్జర్‌లను ఏర్పాటు చేయడానికి కూడా టెస్లా సన్నద్ధమవుతోంది. ముంబై, ఢిల్లీలలో తన షోరూంలను ప్రారంభించిన టెస్లా తన నెట్‌వర్క్‌ను హైదరాబాద్, పూణే, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, జైపూర్ వంటి నగరాలకు కూడా విస్తరించాలని యోచిస్తోంది. టెస్లా మోడల్ వై అనేది.. ప్రస్తుతం భారత మార్కెట్లో అందుబాటులో ఉన్న టెస్లా ఏకైక మోడల్. ఎంట్రీ లెవల్ మోడల్ Y రియర్‌వీల్ డ్రైవ్ వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు (ఎక్స్‌షోరూమ్), లాంగ్ రేంజ్ RWD వెర్షన్ రూ. 67.89 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. రెండు మోడళ్ల డెలివరీలు 2025 మూడవ త్రైమాసికంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. స్టాండర్డ్ మోడల్ Y RWD 60 kWh బ్యాటరీతో.. ఒక ఛార్జ్‌పై 500 కిమీ రేంజ్ అందిస్తుంది. కాగా లాంగ్ రేంజ్ వేరియంట్ 75 kWh బ్యాటరీ ఒక ఛార్జ్‌పై 622 కిమీ రేంజ్ అందిస్తుంది. రెండు వెర్షన్‌లు దాదాపు 295 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేసే ఒకే ఎలక్ట్రిక్ మోటారు ద్వారా శక్తిని పొందుతాయి. పర్ఫామెన్స్ విషయానికి వస్తే.. టెస్లా మోడల్ వై బేస్ RWD మోడల్ 5.9 సెకన్లలో 0 నుంచి 100 కిమీ/గం వేగాన్ని అందుకుంటుంది, అయితే లాంగ్ రేంజ్ వెర్షన్ కొన్ని 5.6 సెకన్లలో ఈ వేగాన్ని చేరుకుంటుంది. అయితే వీటి టాప్ స్పీడ్ 201 కిమీ/గం.






# దేశం-విదేశం

NATIONAL-INTERNATIONAL




# తొమ్మిది పదుల వయసులో ఆ తల్లికి ఎంత కష్టం..?

**అవధులు లేని ప్రేమ తల్లి ప్రేమ. అందుకే కాబోలు అమ్మ ప్రేమ కోసం..చరిత్రలో ఎందరో మహానుభావులు తమ సర్వస్వాన్ని త్యజించేందుకు సిద్ధపడ్డారు. వెలకట్టలేని ఆ గొప్ప ప్రేమకు దైవుడు సైతం తలవంచుతాడని ఆర్యోక్తి. ఇదంతా ఎందుకంటే..నేరమే చేసినా..ఆ తల్లి మాత్రం తన కొడుకుని మంచివాడనే అంటుంది. అలాంటి అసామాన్యమైన ఘటనే ఇక్కడ చోటుచేసుకుంది. ఈ ఉదంతం తల్లిప్రేమ అనంతం ..బిడ్డ కోసం ఎంతటి సాహసానికైనా ఒడిగడుతుంది అని మరోసారి రుజువు చేస్తోంది.**

అంతులేని తల్లిప్రేమకు నిదర్శనం ఈ ఘటన. ఇది చైనాలో చోటుచేసుకుంది. ఒక హైప్రొఫైల్ కేసులో లిన్(57) అనే వ్యక్తి అరెస్టు అయ్యాడు. అతడు నగరంలో స్థానిక వ్యవస్థాపకుడు హువాంగ్ అనే వ్యక్తి సుమారు రూ. 140 కోట్లు బ్లాక్‌మెయిల్ చేసిన కేసులో అరెస్టు అయ్యాడు. ఈ కేసు చైనా జెజియాంగ్ ప్రావిన్స్‌లోని జౌషాన్ మున్సిపల్ ఇంటర్మీడియట్ కోర్టులో విచారణ కొనసాగుతోంది. చివరి విచారణ గత నెల జూలై 30న జరిగింది. ఈ విషయం తెలుసుకున్న లిన్ తల్లి హి తల్లడిల్లిపోయింది. తన కొడుకు ఏ నేరం చేయలేదంటూ కన్నీరుమున్నీరుగా విలపించింది. పైగా ఆ ఆరోపణలు అవాస్తవం అని ఆమె బలంగా విశ్వసిస్తుండటం విశేషం. అంతేగాదు తన కొడుకుని ఈ కేసు నుంచి బయటపడేసేలా ఏదైనా చేయాలని పలు రకాలుగా అన్వేషించింది. ఇక ఏ లాయర్‌ని నమ్మాలనుకోలేదో లేక తానే రక్షించుకోగలనన్న నమ్మకమో..! గానీ ఆ తల్లి హి లా పుస్తకాలు కుస్తీ పట్టి మరి తన కొడుకుని రక్షించుకోవాలని స్ట్రాంగ్‌గా డిసైడ్ అయ్యింది. కుటుంబ సభ్యులు 90 ఏళ్ల వయసులో ఎందుకు ఈ రిస్క్ అదంతా తాము చూసుకుంటామని చెప్పినా..ససేమిరా అంటూ చట్టం గురించి తెలుసుకోవాలని మంకుపట్టుపట్టి..క్రిమినల్ లా పుస్తకాలను కొనుగోలు చేసి మరి చదివేందుకు సిద్ధమైంది ఆ తల్లి. దగ్గర దగ్గర తొంభైఏళ్లు పైనే ఉంటాయి ఆ వృద్ధురాలికి. కానీ ఆమె వయోసంబంధిత భారాన్ని ఖాతారు చేయకుండా తగ్గేదేలా అంటూ ప్రతినిత్యం కోర్టుని సందర్శిస్తూ..ఆ కేసుకి సంబంధించిన పూర్వపరాలన్నింటిని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తోందామె.

### కేసు వివరాలు..


లిన్ స్థానిక వ్యవస్థాపకుడు హువాండ్‌తో గ్యాస్ ఉత్పత్తి బిజినెస్ చేస్తున్నారు. 2009 వరకు చైనాలో టాప్ ధనవంతుల్లో ఒకడిగా మంచి లాభాలు అందుకున్నాడు లిన్. అయితే తరచుగా చెల్లింపులను సకాలంలో చెల్లించడంలో విఫలమవ్వడంతో ఫ్యాక్టరీలో ఉత్పత్తిని నిలిపివేయాల్సి వచ్చేది. దాంతో బిజినెస్ తీవ్ర నష్టాలకు దారితీసింది. ఆ నేపథ్యంలోనే 2014 నుంచి 2017 మధ్య లిన్ తన అకౌంటెంట్‌తో



కలిసి అక్రమదారుల్లో పయనించాడు. తన పార్టనర్ హువాంగ్‌ని అక్రమ పద్ధతిలో వ్యాపారం చేస్తున్నట్లు ఏజెన్సీలకు చెబుతానంటూ బ్లాక్ మెయిల్ చేసి దాదాపు రూ. 140 కోట్లు వసూలు చేశాడు. అతడి ఆగడాలకు తాళ్లలేక 2023లో పోలీసులను ఆశ్రయించాడు హువాంగ్. పోలీసుల విచారణలో అది నిజమని తేలడంతో లిన్‌ని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. కొడుకు చేతికి వేసిన సంకెళ్లను చూసి 'హి'కి గుండె ఆగినంత పనైంది. ఆ నేపథ్యంలోనే ఆ తల్లి తన కొడుకుని రక్షించుకునేందుకు ఇలా లా పుస్తకాలను చేతబట్టింది. తన కొడుకు లాంటి మిగతా కేసులను స్టడీ చేసి మరీ రక్షించుకోవాలని ఆశిస్తోందా తల్లి. ఈ విధంగానైనా తన కొడుకునే కనులారా చూసుకోవాలని కోర్టుకి హాజరవుతూనే ఉంటోంది ఆ వృద్ధురాలు. కొడుకుని చూసి భావోద్వేగానికి గురై స్పృహ తప్పుతున్నా..ఆమెకు కేటాయించిన అంబులెన్స్ వైద్యులచే చెకప్ చేయించుకునేందుకు అస్సలు ఇష్టపడటం లేదు. ఆమె ధ్యాసంతా కొడుకుని ఈ కేసు నుంచి ఎలా బయటపడేయాలన్నదే. ఈ తల్లి హి కథ నెట్టింట అందర్నీ తెగ ఆకర్షించడమే గాక తల్లి ప్రేమ మించినది మరొకటి లేదు అని వ్యాఖ్యానిస్తున్నారు. అంతేగాదు ఆమె కొడుకు అతి త్వరలోనే రిలీజ కావాలని భంగవంతుడిని ప్రార్థిస్తున్నాం అంటూ పోస్టులు పెడుతుండటం గమనార్హం.

## పాలస్తీనాకు ఆస్ట్రేలియా గుర్తింపు.. అయితే ఈ షరతులు వర్తింపు..

**కాన్‌బెర్రా:** త్వరతో జరగబోయే యూఎన్ జనరల్ అసెంబ్లీలో ఇతర పాశ్చాత్య దేశాలతో పాటు ఆస్ట్రేలియా కూడా పాలస్తీనా దేశాన్ని అధికారికంగా గుర్తిస్తుందని ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. దీంతో పాలస్తీనా దేశాన్ని గుర్తించే దేశాల జాబితాలో ఆస్ట్రేలియా ఫ్రాన్స్, యూకే, కెనడాలున్నాయి. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సోమవారం ఒక ప్రకటనలో సెప్టెంబర్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో పాలస్తీనా దేశాన్ని అధికారికంగా ఆమోదించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇటీవల ఇదే అభిప్రాయాన్ని ఫ్రాన్స్, బ్రిటన్, కెనడాలు వ్యక్తం చేశాయి. ఇప్పుడు ఆస్ట్రేలియా ఆయా దేశాలకు మద్దతు పలికింది. అయితే ఆస్ట్రేలియా గుర్తింపు అనేది పాలస్తీనా అథారిటీ నుండి అందుకున్న నిర్దిష్ట హామీలపై ఆధారపడి ఉంటుందని అల్బనీస్ స్పష్టం చేశారు. వీటిలో హమాస్‌ను పాలస్తీనా ప్రభుత్వం నుండి తొలగించడం, గాజాను సైనికీకరణ నుంచి విముక్తి చేయడం, స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన ఎన్నికలు నిర్వహించడం మొదలైనవి ఉన్నాయి. గాజాలో మానవతా సంక్షోభంపై ఆస్ట్రేలియాలో పెరుగుతున్న ఆందోళనల మధ్య ఈ ప్రకటన వెలువడింది. ఆస్ట్రేలియా అధికారులు గాజాలో కొనసాగుతున్న ఆకలి మంటలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇటీవల గాజాలో పెద్ద ఎత్తున సైనిక దాడికి ప్రణాళికలు వేయడాన్ని ఆస్ట్రేలియా ఖండించింది. మధ్యప్రాచ్యంలో హింసాయుత ఘటనలను విచ్ఛిన్నం చేయడానికి, గాజాలో సంఘర్షణలు, ఆకలిని అంతం చేయడానికి పాలస్తీనా దేశపు గుర్తింపు అనేది పరిష్కారం మార్గం అవుతుందని ప్రధాని అల్బనీస్ అన్నారు.



## నిమిషకు వెంటనే శిక్ష అమలుపరచండి

కేరళ నర్సు నిమిష ప్రియ కేసు.. వారానికో మలుపు తిరుగుతోంది. మరణ శిక్ష అమలుకు ఒక్కరోజు ముందు.. అంటే జులై 15న వాయిదా పడ్డట్లు యెమెన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. నిమిష తల్లి విజ్ఞప్తి, మతపెద్దల జోక్యంతో శిక్ష అమలును తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ఆ దేశ అధ్యక్షుడు రషద్ అల్ అలిమి ఉత్తర్వులు వెలువరించారు. అయితే.. అప్పటి నుంచి బాధిత కుటుంబంతో నిమిష తల్లి, మధ్యవర్తులు జరుపుతున్న చర్చలు ఓ కొలిక్కి రావడం లేదు. బ్లడ్ మనీ ప్రైవేట్ వ్యవహారం కావడంతో భారత విదేశాంగ శాఖ దూరంగా ఉంటోంది. దీంతో నిమిష ప్రియ కేసులో చర్చలు ఎలా కొనసాగుతున్నాయో అనే గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో ఇప్పుడు మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. 2017లో తన వ్యాపార భాగస్వామి తలాల్ అబ్దో మెహ్దీ హతమార్చిన కేసులో నిమిష ప్రియకు మరణశిక్ష పడింది. అయితే నిమిషకు వెంటనే మరణశిక్ష అమలు చేయాలని అతని సోదరుడు అబ్దుల్ ఫతాహ్ మెహ్దీ గట్టిగా డిమాండ్ చేస్తున్నాడు. ఈ మేరకు యెమెన్ డిప్యూటీ జనరల్‌ను కలిసి మరణశిక్ష తేదీ అమలుకు తేదీని ఖరారు చేయాలని కోరారు. అదే సమయంలో ఆ దేశ అటార్నీ జనరల్‌కు శిక్షను



త్వరగతిన అమలు చేయాలంటూ శుక్రవారం ఓ లేఖ రాశాడు. ''మా కుటుంబం అంతా కోరుకునేది ఒక్కటే. ఆమె చేసింది క్రూరమైన నేరానికి పాల్పడింది. ఆ నేరానికి క్షమాపణ ఉండదు.. ఉండబోదు. ఆమెకు తక్షణమే శిక్ష అమలు కావాలి. ఇంక ఆలస్యం చేయకుండా న్యాయం అందించాలి'' అని ఫేస్‌బుక్‌లోనూ ఫతాహ్ ఓ పోస్ట్ చేశాడు. అయితే ఫతాహ్ ఇలా డిమాండ్ చేయడం ఇదే తొలిసారేం కాదు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం.. వాస్తవానికి నిమిషకు మరణశిక్ష జూన్ 7వ తేదీనే అమలు కావాల్సి ఉందని, అయితే దానిని జులై 16వ తేదీకి వాయిదా వేశారు. అప్పట ఇనుంచి అమలు చేయకుండా పెండింగ్‌లో ఉంచారని ఫతాహ్ ఆరోపిస్తున్నాడు. నిమిషకు మరణశిక్షలో జాప్యం చేయొద్దని జులై 25న, ఆగస్టు 4వ తేదీల్లో అక్కడి అధికారులకు లేఖ రాశాడు. మరోవైపు.. కేరళ మతపెద్ద, భారత గ్రాండ్ ముఫ్తీ కాంతాపురం ఏపీ అబూబాకర్ ముస్లియార్ చేస్తున్న వరుస ప్రకటనలనూ అబ్దుల్ ఫతాహ్ ఖండించాడు. మధ్యవర్తిత్వం, సయోధ్య కోసం ప్రస్తుతం జరుగుతోన్న ప్రయత్నాలు కొత్తవేమీ కావు. మాకు ఎలాంటి ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు. అలాగే మేం ఎదుర్కొన్న ఒత్తిళ్లు మా అభిప్రాయాన్ని మార్చవు. డబ్బుతో మనిషి ప్రాణానికి వెలకట్టలేం. ఇది ఆ మత పెద్దలు అర్థం చేసుకుంటే మంచిది. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోండి. నిమిషకు శిక్ష పడితేనే మా కుటుంబానికి న్యాయం దక్కేది'' అని అంటున్నాడు. ఇదిలా ఉంటే.. నిమిష ప్రియ మరణశిక్ష తన దౌత్యం వల్లే వాయిదా పడిందని కాంతాపురం ఏపీ అబూబాకర్ ముస్లియార్ తాజాగా ప్రకటించారు. అలాగే.. ఈ వ్యవహారంలో కొందరు ఆ ఘనతేనని ప్రకటించుకున్నారని, అవసరమైతే ఆ క్రెడిట్ వాళ్లకే కట్టబెట్టడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదంటూ ప్రకటించారు. మరోవైపు.. నిమిష ప్రియ వ్యవహారంలో భారత ప్రభుత్వం తాము చేయగలిగినదంతా చేశామంటూ ఇదివరకే ప్రకటించింది.

# విడాకుల రూమర్స్..
## హన్సిక ఆసక్తికర పోస్ట్

హీరోయిన్ హన్సిక వ్యక్తిగత జీవితంపై గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో రకరకాల పుకార్లు వస్తున్నాయి. ఆమె భర్తకు దూరంగా ఉందని, త్వరలోనే విడాకులు తీసుకుంటున్నారనే వార్తలు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా హన్సిక తన ఇన్‌స్టా స్టోరీలో పెట్టిన ఒక పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా పుట్టిన రోజు (ఆగస్ట్ 9) వేడుకలు జరుపుకున్న ఆమె.. ఈ ఏడాది తనకు చాలా స్పెషల్ అని..ఎన్నో పాఠాలు నేర్పిందని అన్నారు. 'ఈ ఏడాది (2025) నేను అడగకుండానే నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. నాలో నాకు తెలియనంత బలం ఉందని తెలిసేలా చేసింది. ఈ పుట్టినరోజున మీ అందరి శుభాకాంక్షలతో నా హృదయం ఉప్పొంగిపోతోంది. చాలా ప్రశాంతంగా ఉంది. ఒక్కోసారి చిన్న విషయాలు కూడా ఎంతో ఆనందాన్నిస్తాయి. ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని హన్సిక ఇన్‌స్టా పోస్ట్‌లో రాసుకొచ్చింది. దీంతో మరోసారి హన్సిక విడాకుల విషయంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. 2022 డిసెంబర్‌లో హన్సిక తన ప్రియుడు సోహైల్‌ని వివాహం చేసుకుంది. సోహల్‌కు ఇది రెండో పెళ్లి. హన్సిక స్నేహితురాలితో ఆయనకు ఇంతకుముందే పెళ్లై విడాకులు తీసుకున్నాడు. వీరి వివాహాన్ని 'లవ్ షాదీ డ్రామా' అనే పేరుతో డాక్యుమెంటరీ సిరీస్‌గా కూడా విడుదల చేశారు. పెళ్లయిన రెండేళ్లకే హన్సికకు, భర్తకు మధ్య మనస్పర్థలు తలెత్తాయని, దీంతో ఇద్దరు విడిపోయినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం వైరల్ అవుతోంది. సోహల్‌ది పెద్ద కుటుంబం అని, వారితో హన్సిక కలవలేకపోవడం వల్లే మనస్పర్థలు వచ్చాయని, దీంతో ఆమె తన తల్లి వద్దనే ఉంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.



# అలరించేలా మాస్ జాతర టీజర్



గత కొన్నాళ్లుగా రవితేజ చేస్తున్న సినిమాలు అయితే చేస్తున్నాడు గానీ పెద్దగా వర్కౌట్ కావట్లేదు. దీంతో కాస్త గ్యాప్ తీసుకుని 'మాస్ జాతర' అనే మూవీ చేశాడు. ఈనెల 27న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే రెండు పాటలు రిలీజ్ కాగా ఓ మాదిరి వైరల్ అయ్యాయి. ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. రవితేజ సినిమా అంటే ఏయే అంశాలు ఉంటాయో.. 'మాస్ జాతర' టీజర్ అలానే ఉంది. కామెడీ, ఫైట్స్, రొమాన్స్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ మూవీలో రవితేజ.. రైల్వే పోలీస్‌గా కనిపించబోతున్నాడు. శ్రీలీల హీరోయిన్. భాను భోగవరపు అనే కొత్త దర్శకుడు.. ఈ మూవీతో పరిచయమవుతున్నాడు. నాగవంశీ.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరి ఈ సినిమాతోనైనా రవితేజ కమ్ బ్యాక్ ఇస్తాడేమో చూడాలి?

# ప్లాస్టిక్ వాడకుండా ప్యాకేజింగ్..
## అరలీటర్ వాటర్ ధర రూ.150!

బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ బిజినెస్ రంగంలోకి అడుగుపెట్టింది. సోదరి సమీక్షా పెడ్నేకర్‌తో కలిసి బ్యాక్‌బే అనే బ్రాండ్ స్థాపించి ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారింది. ప్రజలకు సురక్షితమైన మంచినీళ్లు అందివ్వడమే తన లక్ష్యం అని చెప్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం రెండేళ్లుగా పనిచేస్తున్నట్లు తెలిపింది. భూమి ఇంకా మాట్లాడుతూ.. హిమాచల్ ప్రదేశ్‌లో సొంతంగా ఓ ప్లాంట్ స్థాపించాం. అందుకు మాకెంతో గర్వంగా ఉంది.

### ప్లాస్టిక్ వాడకుండా..

అక్కడ మహిళలే పని చేస్తున్నారు. మాది ప్రీమియం వాటర్ బ్రాండ్ కంపెనీ. మూడు రకాల ఫ్లేవర్స్‌తో లభ్యం అవుతుంది. ప్యాకేజింగ్ కోసం ప్లాస్టిక్‌ను వాడలేదు. బాటిల్ క్యాప్ భూమిలో కలిసిపోయేదిగా తయారు చేశాం. ఇలా పర్యావరణ స్పృహతో పనిచేస్తున్న వాటర్ కంపెనీ ఏదైనా ఉందా అంటే అది మాది మాత్రమే! అరలీటర్ వాటర్ బాటిల్ రూ.150, రూ.750 ml వాటర్ బాటిల్ ధర రూ.200గా నిర్ణయించాం.

### రూ.200కే మంచినీరు

అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే రూ.200కే హిమాలయ వాటర్ మీ ముందుకు తీసుకొస్తున్నాం. ఈరోజుల్లో అందరూ ఎనర్జీ డ్రింక్స్ కోసం ఎంతైనా ఖర్చు చేస్తున్నారు. అన్నింటికన్నా ముఖ్యమైనది స్వచ్ఛమైన నీళ్లు. మా బాటిల్‌లో సహజసిద్ధమైన మినరల్స్, ఎలెక్ట్రోలైట్స్ పుష్కలంగా ఉంటాయి. వచ్చే నాలుగేళ్లలో రూ.100 కోట్ల మార్కెట్ అందుకోవాలని టార్గెట్ పెట్టుకున్నాం. 15 ఏళ్లలో ప్రతి ఇంట్లో మా బాటిల్ కనిపించాలని ఆశపడుతున్నాం.

### పెట్టుబడి ఎలా?

17 ఏళ్ల వయసులో నా సంపాదన మొదలైంది. యష్ రాజ్ ఫిలింస్ బ్యానర్‌లో పనిచేసినప్పుడు నాకు ఇచ్చిన తొలి పారితోషికం రూ.7 వేలు. అప్పటినుంచే నాకు పొదుపు చేయడం అలవాటు. అలా నా సంపాదనలో కొంతభాగాన్ని కూడబెడుతూ వచ్చాను. ఆ డబ్బుతోనే బ్యాక్‌బే ప్రారంభించగలిగాం అని చెప్పుకొచ్చింది. భూమి పెడ్నేకర్ చివరగా మేరే హజ్బెండ్ కి బివి సినిమాలో నటించింది.



# డబ్బులిచ్చి నాపై ట్రోలింగ్ చేయిస్తున్నారు: రష్మిక

నేషనల్ క్రష్‌గా మారిన కన్నడ కస్తూరి రష్మిక మందన్న. కన్నడ చిత్ర పరిశ్రమల్లో నటిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈ భామ ఆ తర్వాత తెలుగు, తమిళం, ఇప్పుడు హిందీ అంటూ పాన్ ఇండియా కథానాయకిగా వెలిగిపోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నటిస్తూ బిజీగా ఉన్న రష్మిక ట్రోలింగ్ నుంచి తప్పించుకోలేక పోతున్నారు. ఎదిగే కొద్దీ మిత్రుల కంటే శత్రువులే ఎక్కువ అవతారన్నది పెద్దల మాట. రష్మిక మందన్న కూడా ఇప్పుడు ఇలాంటి పరిస్థితులనే ఎదుర్కొంటున్నారు. ఈమె తన గురించి వస్తున్న ట్రోలింగ్‌ల గురించి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. దీని గురించి ఆమె ఒక ఇంటర్వ్యూలో పేర్కొంటూ శ్రీనేనూ భావోద్రేకాలు కలిగిన అమ్మాయినే. అయితే వాటిని నేను బయటకు వ్యక్తం చేయడానికి ఇష్టపడను. అలా చేస్తే రష్మిక కెమెరా కోసం చేస్తున్నారు అని అంటారు. ఇకపోతే నాపై ట్రోల్ చేయడానికి కొందరు డబ్బు కూడా ఇస్తున్నారు. వారు ఎందుకు అంత క్రూరంగా మారుతున్నారో అర్థం కావడం లేదు. అలా నా ఎదుగుదలను అడ్డుకుంటున్నారు. ఇలాంటి చర్యలు చాలా బాధిస్తున్నాయి. నాపై ప్రేమ, అభిమానాలు కురిపించకపోయినా పర్వాలేదు. ప్రశాంతంగా ఉండండి చాలు అంటూ రష్మిక తన మనసులోని ఆవేదనను వ్యక్తం చేశారు. ఆమె పడుతున్న ఆవేదన ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. తాజాగా కుబేర చిత్రంలో నటించి విజయాన్ని అందుకోవడంతోపాటు పలువురి ప్రశంసలను అందుకున్న ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ భాషల్లో నటించిన గర్ల్ ఫ్రెండ్ చిత్రం రావడానికి రెడీ అవుతుంది. అదేవిధంగా మైస అనే మరో ఉమెన్ సెంట్రిక్ కథా చిత్రంలో నటిస్తున్నారు. అదేవిధంగా తామా అనే హిందీ చిత్రంలోనూ నటిస్తూ బిజీగా ఉన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com